


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 21-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 159 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### హోదాలో ఉన్న ప్రయోజనాలు

# రాష్ట్రానికివ్వాల్సిందే

- అప్పుడు కాంగ్రెస్.. ఇప్పుడు భాజపా అన్యాయం చేసింది
- పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుంది
- 'ప్రత్యేక' పోరాటంలో టీడీపీ రాజీపడదు
- రాష్ట్రం అభివృద్ధి చెందడం ప్రతిపక్ష నేతకు ఇష్టం లేదు
- తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో చంద్రబాబు



అమరావతి: ప్రత్యేక హోదా ప్రయోజనాలను ఏ పేరుతో ఇచ్చినా అవన్నీ రాష్ట్రానికి దక్కించుకోవటమే తెలుగుదేశం పార్టీ అజెండా అని ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రేణులకు స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా ఎవరికీ ఇవ్వడం లేదని 14వ ఆర్థిక సంఘం చెప్పిందని కేంద్రం వివరిస్తే.. ప్యాకేజీకి ఒప్పుకున్నామని ఇప్పుడు వేరే రాష్ట్రాలకు ఎలా ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. ఏపీకి ఇవ్వటానికే ఇబ్బంది ఎందుకని నిలదీసిన ఆయన.. వేరే వాళ్లకి ఇచ్చినప్పుడు మనకూ ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. హోదానా? లేదా ప్యాకేజీనా? ఏ పేరుతో ఇచ్చినా ఫర్వాలేదని.. హోదాలో ఉన్న ప్రయోజనాలు మాత్రం రాష్ట్రానికి దక్కాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

తన నివాస ప్రాంగణంలోని ప్రజా దర్బారు హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన చంద్రబాబు పలు కీలక అంశాలను నేతలతో ప్రస్తావించారు. విభజన హామీల పట్ల ఆయా పార్టీల అజెండా ఎలా ఉన్నా.... మనం మాత్రం ప్రజల మనోభావాలకు అనుగుణంగా వెళ్దామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధాన అజెండా అన్న ఆయన.... వైకాపా రోజుకో మాట మాట్లాడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టగానే బాగుంది అని తొలుత పొగిడింది వైకాపానేనని గుర్తుచేశారు. ప్రత్యేక హోదా విషయంలో తెలుగుదేశం పార్టీ ఎక్కడా రాజీపడలేదన్నారు. ఆనాడు ప్రత్యేక హోదా ద్వారా ఏయే ప్రయోజనాలు మన్మోహన్ సింగ్ ఇస్తామన్నారో ఆ ప్రయోజనాలు మనకు దక్కాల్సిందేనన్నారు.

ప్రత్యేక హోదాను ఓ సెంటిమెంట్ సృష్టించి ప్రతిపక్ష నేత ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని ముఖ్యమంత్రి మండిపడ్డారు. రాష్ట్రానికి ఎలాగైనా న్యాయం జరగకూడదనే దుర్బుద్ధితోనే జగన్ రాజీనామాల నాటకం ఆడుతున్నాడని ఆక్షేపించారు. అవి ఇచ్చాం.. ఇవి ఇచ్చాం అంటూ ఈ మధ్య భాజపా కూడా ప్రకటనలు చేస్తోందని.. భాజపా నేతలు దిల్లీకి వెళ్లి రాష్ట్రానికి కావాల్సినవి అడగకుండా తెలుగుదేశాన్ని ప్రశ్నించమేమిటని తప్పుబట్టారు. అన్యాయాన్ని సరిదిద్దాలన్నది 5 కోట్ల మంది ప్రజల డిమాండని చంద్రబాబు తేల్చి చెప్పారు. మూడేళ్లుగా కేంద్రం

తరువాయి 2లో

### తెలంగాణ, ఏపీ మధ్య

# మరో వివాదం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య మరో వివాదం తలెత్తింది. హైదరాబాద్‌లో ఉన్న ఫిల్మ్, టీవీ అండ్ థియేటర్ ఆర్ట్స్ అభివృద్ధి సంస్థ భవనంలో తమ వాటా అమ్మకానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ జీవో జారీచేసింది. ఈ జీవో జారీపై తెలంగాణ ప్రభుత్వం భగ్గుమంది. తెలంగాణ సీఎస్ ఎస్‌కే జోషి ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఇది విభజన చట్టంలోని 9వ షెడ్యూల్ సంస్థ అని, ఇంకా విభజన కాని, ఏపీ భూభాగంలో లేని భవనాన్ని ఎలా అమ్మకానికి పెడతారంటూ తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది చట్ట విరుద్ధం అని, దీనిపై కేంద్రానికి ఫిర్యాదు చేసే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

### రాష్ట్ర ప్రయోజనాలకోసం పోరాటానికి

# మేమెప్పుడూ సిద్ధమే

- మర్యాదపూర్వకంగా హక్కులు సాధించుకుందాం
- ఒత్తిడి తెచ్చైనా నిధులు తెచ్చుకుంటాం
- జగన్‌కు నిబద్ధత చూపించే సమయం వచ్చింది
- ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప



విశాఖపట్నం: రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేసేందుకైనా తమ అధినేత చంద్రబాబు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ఉప ముఖ్య మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని విభజించిన తరువాత రాష్ట్రానికి కావలసిన హక్కులను కేంద్రంతో మర్యాదపూర్వకంగా మాట్లాడి రాష్ట్రానికి కావలసిన నిధులను సాధించుకుందామని, ఇప్పటికే తెలుగు దేశం ప్రభుత్వం కేంద్రంపై పూర్తి నమ్మకంతో వుందని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చైనా సరే రాష్ట్ర నిర్మాణానికి కావలసిన నిధులు రాబట్టుకుంటామని ఆయన తెలిపారు. విశాఖ పట్నం జిల్లాలో దళిత తేజం

తరువాయి 2లో

### కుంభకోణాలు, రైతుల అవస్థలపై

# సుప్రీం సానుకూల స్పందన

### పిల్ విచారణకు అంగీకారం



న్యూఢిల్లీ : ప్రజల హక్కులను కాపాడటానికి ముందుకు రావాలన్న విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. బ్యాంకుల తీరును తప్పుబడుతూ న్యాయవాది జే పీ దండా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)ను విచారించేందుకు అంగీకరించింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం నిందితుడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ విదేశాలకు పారిపోయారని, ఆయనను రెండు నెలల్లోగా భారతదేశానికి రప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశించాలని పిటిషనర్ కోరారు. అంతేకాకుండా భారీ రుణాల మంజూరు కోసం పాటించవలసిన మార్గదర్శకాలను జారీ చేయాలని కూడా కోరారు. అనేక కష్టాల్లో ఇరుక్కున్న రైతులు తాము తీసుకున్న పంట రుణాలను చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కొందరు రైతులు బ్యాంకు అధికారుల వేధింపులకు గురవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా స్పందించారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిపేందుకు నిర్ణయించారు.

# టెట్‌కు ఏర్పాట్లు పూర్తి

- ఏపీ ఎంసెట్, ఐసెట్ పరీక్ష తేదీలివే..
- జగన్‌కు వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యం
- మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి



రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే వివిధ ప్రవేశపరీక్షల తేదీలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ఆయా ప్రవేశ పరీక్షల తేదీలను మంగళవారం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు రాజమహేంద్రవరంలో వెల్లడించారు.

తరువాయి 2లో

# డేటా సైన్స్‌లో విస్తృత ఉపాధి అవకాశాలు

### మంత్రి కేటీఆర్



హైదరాబాద్: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వంతో నాస్కామ్ ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి కేటీఆర్, నాస్కామ్ ఛైర్మన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒప్పందం

తరువాయి 2లో




### సిఐఐ భాగస్వామ్య సదస్సును

# సమన్వయంతో విజయవంతం చేయండి

- దేశ విదేశీ ప్రతినిధులకు గుర్తుండిపోయేలా ఆతిథ్యాన్ని అందించండి
- ప్రోటోకాల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచనలు



విశాఖపట్నంః సిఐఐ భాగస్వామ్య సదస్సు ఈ ఓల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్నందున ప్రతీ ఒక్క అధికారి సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో లైజన్ అధికారులతో సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెండు సార్లు భాగస్వామ్య సదస్సును ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించడం జరిగిందని, అదే విధంగా ఈ సంవత్సరం జరగబోయే మూడవ సదస్సును కూడా అత్యంత ఉత్సాహంతో పని చేయాలన్నారు. భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్న ఈ సదస్సులో దేశ విదేశాల నుండి సుమారు 2 వేల మందికి పైగా డెలిగేట్స్ హాజరౌతున్నారన్నారు. ముఖ్యమైన ప్రతినిధులందరకూ

తరువాయి 2లో

# 28న అయ్యన్న పంతులుగారి సహస్రపూర్ణ చంద్రదర్శన మహోత్సవం



విశాఖపట్నం : ఈ నెల 25, 26 తేదీలలో పెందుర్తి, రాంపురం పంచాయితీ శ్రీ మహాకామేశ్వరి పీఠంలో మహర్షి యద్ధనపూడి అయ్యన్నపంతులు సారథ్యంలో నిర్వహిస్తున్న సహస్ర పూర్ణ చంద్రదర్శన మహోత్సవానికి సంబంధించిన వివరాలను శ్రీ మహాకామేశ్వరి పీఠాధిపతులు మహర్షి యద్ధనపూడి అయ్యన్న పంతులు, వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రిలు వివరాలను హోటల్ మేఘాలయలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గురుప్రార్థన - గురు మండల అర్చన, జ్యోతిప్రజ్వలన, సంకల్పమ్, శ్రీమహాగణపతి పూజ, పుణ్యాహవచనము - పరిషత్ప్రాయశ్చితము, పంచగవ్య ప్రాశనము - రక్షాబంధనము - ఋత్విగ్వరణము, అంకురారోపణము - నాంది దేవతాహ్వానము, మహా సంకల్పము - సహస్ర చంద్ర దర్శన సంకల్పము, మంటపారాధనలు - సర్వతోభద్రమండల ఆవాహనము మరియు వివిధ రకాల పూజాది కార్యక్రమాలు వైదిక సాంప్రదాయ రీతిలో నిర్వహించ బడతాయని తెలిపారు.

28వ తేదీన బుధవారం సాయంత్రం 6.30గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో అయ్యన్నపంతులు సహస్ర పూర్ణ చంద్రదర్శన మహోత్సవ మహాసభ నిర్వహించబడును. ఈ సందర్భంగా డా॥ ఎం.ఎస్.రావు సారథ్యంలో సినీ "భక్తి" లలిత సంగీత విభావరి జరుగును. ఎం.ఎల్.గాయత్రి, ఎం.ఎల్.శృతిలచే అన్నమాచార్య సంకీర్తన గానం మరియు శాస్త్రీయ నృత్యంలో స్వాతి, శృతిలు పాల్గొని నృత్యాంశాలను ప్రదర్శిస్తారు. వీరితోపాటు కోమండూరి సాకేత్, సాయిచరణ్, హారిణి, మాధవ్, శైలజ, ప్రమిద, వివేక్‌లు భక్తి గీతాలు ఆలపిస్తారు. ఈ మహోత్సవ సభకు వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యవహరిస్తారు. సభా కార్యక్రమంలో సభాధ్యక్షులుగా "ధర్మపురుష" యాబలూరి లోకనాథ శర్మ, విశిష్ఠ అతిథులుగా వేదాంతం రాజగోపాల చక్రవర్తి, శ్రీ శారదా పీఠాధిపతులు వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆత్మీయ అతిథులుగా డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, శాసనసభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి, పి.జి.వి.ఆర్.నాయుడు, సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ప్రముఖ వ్యాపారవేత్త ఎం.నవీన్ కుమార్, ప్రముఖ వైద్యులు డా॥ వెంపటి రామనరసింహంలు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభా కార్యక్రమంలో శ్రీ మహా కామేశ్వరి పీఠాధిపతులు మహర్షి యద్ధనపూడి అయ్యన్నపంతులు ధనలక్ష్మి దంపతులను అతిథుల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరుగుతుంది. కావున విశాఖ వాసులెల్లరూ సహస్ర పూర్ణ చంద్రదర్శన మహోత్సవానికి విచ్చేసి జయప్రదం చేయమని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పీఠం ఉత్తర పీఠాధిపతి మహామహా శక్తిదేవి, పీఠం ప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రతా చర్యలతో ప్రమాదాల నివారణ

## జెసి-2 కె.నాగేశ్వరరావు



విజయనగరం : జిల్లాలో ప్రమాదల నివారణకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సూచించిన ఆదేశాలనున తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పలు కూడళ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నల్స్, బ్లడ్ బ్యాంకు లైసెన్సులు, రహదారి విస్తరణ పనులపై సమీక్షించారు.

ఈ సమావేశంలో డిటిసి బి.కృష్ణవేణి, డిఎస్‌పి ఎ.ఎస్.చక్రవర్తి, ఎంవిఐలు ఎం.మురళీకృష్ణ, ఎం.కనకరాజు, ఆర్ అండ్ బి ఎస్ఇ కె.కాంతి మతి, పురపాలక సంఘం డిప్యూటీ ఇఇ ఆర్.వంశీకృష్ణ, సిఐలు జి.రఘు శ్రీనివాస్, రఘువీర్ విష్ణు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ ఎం.చామంతి తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది




రావులపాలెం : మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రావులపాడు, లక్ష్మీపోలవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖాధికారిణి బి. మీన సందర్శించారు. వరి పొలాలు నాటిన 40-45 రోజుల్లో ఉన్న పంటలకు అగ్గితెగులు, పొడ తెగులు అక్కడక్కడ వ్యాపించిందని గమనించామన్నారు. రైతులు అగ్గి తెగులు నివారణకు తాము తెలిపిన విధంగా మందులు పిచికారీ చేసి పంటలను కాపాడుకోవచ్చన్నారు. వ్యవసాయ శాఖ 100% రాయితీపై జింకు సల్ఫేట్, 33% పంటపై పిచికారీ చేసుకొనుటకు సరఫరా చేస్తున్నామన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో జింకు పొందవచ్చన్నారు.

# వినియోగదారుల హక్కుల రక్షణే ఆశ్రా లక్ష్యం

## ఆశ్రా వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ ఆలీ



రావులపాలెం : అమలాపురం డివిజన్ ఆశ్రా అధ్యక్షులుగా రావులపాలెంకు చెందిన చెల్లుబోయిన ఉమా మహేశ్వరరావు ఎన్నికైనట్లు ఆశ్రా వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ ఆలీ తెలిపారు. వినియోగదారులకు హక్కులపై అవగాహన కల్పించడం వారి హక్కులకు భంగం కలిగి నష్టపోతున్న వినియోగదారుడుకు ఆశ్రా ద్వారా ఉచిత న్యాయ సహకారం అందించడమే ముఖ్య ఉద్ధేశ్యంగా దేశవ్యాప్తంగా కార్యక్రమములను ప్రారంభించినట్లు ఆశ్రా ఫౌండర్ న్యాయవాది హబీబ్ సుల్తాన్ ఆలీ తెలిపారు. ఆదివారం ఆశ్రా ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం, వై.ఎమ్.వి.ఏ హాల్‌లో కార్యవర్గ విస్తరణలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఎన్నికైన సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ జడ్జి డి.లీలావతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల వినియమ వస్తువులు మరియు బ్యాంకింగ్, భీమా, రవాణా, రియల్‌ఎస్టేట్ సేవలు, విద్యకు సంబంధించిన సేవలు, అన్ని రకాల వైద్య సేవలు, విత్తనాలు నాణ్యత సరఫరా వంటి అన్ని సేవలు వినియోగదారుల ఫోరంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. " వినియోగదారుడా మేలుకో " అంటూ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించుట, చట్టపరంగా సమస్యలను పరిష్కరించుటలో ఆశ్రా ఫౌండర్ హబీబ్ సుల్తాన్ ఆలీ సేవలు ప్రశంసనీయమన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అడ్వకేట్లు మరియు ప్రముఖ సామాజిక వేత్తలను కలుపుకొని, అందరూ వివిధ రంగాల్లో తీరికలేకుండా ఉన్నప్పటికి చట్టపరమైన సేవలు అందించడం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యం కాకపోయినప్పటికి సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ఆలీ ఇచ్చిన పిలుపు మేరకు ఒక నిర్దిష్ట ప్రణాలికతో చట్టపరమైన సేవలందించడానికి ముందుకు వచ్చిన ఆశ్రా టీమ్ సభ్యులను మనస్పూర్తిగా అభినందిస్తున్నామని, ఇదే స్పూర్తితో ఆశ్రా ప్రతి వానికి ఆశరా కావాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి వారిచే అమలాపురం డివిజన్ ప్రెసిడెంటుగా ఎన్నికైన రావులపాలెం మండలం, వెదిరేశ్వరం గ్రామానికి చెందిన చెల్లుబోయిన ఉమామహేశ్వరరావుకు, జనరల్ సెక్రటరీగా కపిలేశ్వరపురం మండలం, టేకి గ్రామానికి చెందిన వాకలపూడి రామచంద్రరావుకు, జిల్లా కమిటీగా ఎన్నికైన సభ్యులందరికీ ఐడీ కార్డ్‌లు, మెమొంటోలు అందజేశారు. అమలాపురం డివిజన్ అధ్యక్షులు చెల్లుబోయిన ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వినియోగదారుడికి వచ్చే హక్కులకు ప్రచారం, సరైన అవగాహన లేక వినియోగదారుడు నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. జాతీయ స్థాయి వినియోగదారుల నుండి గ్రామ స్థాయి వినియోగదారులవరకు వినియోగదారుల హక్కులపై ప్రచారం కల్పించుట, చట్టబద్ధమైన పోరాటంచేయుట కేవలం ఆశ్రాకే సాధ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ పి. రత్నరాజు, ఎపి స్టేట్ ప్రెసిడెంట్ చెన్నూరి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరిలు వి. లక్ష్మణరావు, ఎ.కె. ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజక వర్గ శాఖ పాత్రికేయులు గుత్తుల శ్రీనివాస్, మట్టపర్తి జితేంద్ర, మండల శాఖ పాత్రికేయులు కొండేటి గంగాధర్, బిపిడి దత్, జాలాది సహదేవుడు, గంధ్రోతు దుర్గా సురేష్, దొండపాటి మూర్తి, పి.వి.రమణ, బి.శ్రీనివాసరావు, కొత్తపేట మార్కెట్ కమిటీ డైరక్టర్ కోనాల వెంకట్రావు, ఎస్.ఎన్ న్యూస్ గణపతి, మందపాటి గంగాధర్, పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# "బొబ్బా" మృతికి పలు సంతాప సభలు

ఆలమూరు :- సోమవారం మృతిచెందిన ప్రముఖ దాత బొబ్బా సత్యనారాయణ మృతికి మండల కేంద్రం, ఆలమూరులో సోమవారం పలువురు సంతాపసభలు నిర్వహించారు. స్థానిక బస్టాండులో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి పలువురు శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు కాపునాయకులు మాట్లాడుతూ ఆలమూరులో ఆయన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి శ్లాఘించారు.

ఈ కార్యక్రమంలో మండల కాపుసంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు, శ్రీకృష్ణదేవరాయ గ్రామ కాపు అభ్యుదయ సంఘం గౌరవాధ్యక్షులు రామా నుజల శేషగిరిరావు, అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, భాస్కరరావు, పురుషోత్తం వీర్రాజు, గంధం చంద్రరావు, డి.పి.రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభలో సత్యనారాయణమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, వంటిపల్లి పాపారావు, దండంగి రామారావు, తాళ్ల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అవసరానికి మించి క్రిమిసంహారక మందులు వాడరాదు

### - ఎ.ఓ. కె.వి.ఎన్.రమేష్ కుమార్

ఆలమూరు :- రైతులు అవసరానికి మించి క్రిమిసంహారక మందులు వాడకూడదని, అదేవిధంగా ఎరువులు వాడకంలో మోతాదుని మించి వాడకూడదని ఏఓ కె.వి.ఎన్. రమేష్ కుమార్ అన్నారు. మండల పరిధి మోదుకూరులో మంగళవారం గ్రామ సర్పంచ్ బిట్టా వనమయ్య అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. సుడిదోమపై అవగాహన కల్పిస్తూ, దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్తగళ్ల శ్రీనివాస్, ఆత్మ బి.టి.ఎమ్. డాక్టర్‌బాబు, ఎ.టి.ఎమ్. అరుణసాయి, ఎం.పి.ఈ.ఓ లు మనోహర్, దేవి, రైతులు ధనరాజు, నాగేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సిఐఐ భాగస్వామ్య సదస్సును

# సమన్వయంతో విజయవంతం చేయండి

లైజన్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, సంబంధిత లైజన్ అధికారులు వారికి కేటాయించిన వాహనంతో ఎయిర్ పోర్ట్ దగ్గర నుండి వారికి హెూటల్స్ అకామిడేషన్ ఎక్కడ ఏర్పాటు చేసినది దగ్గర ఉండి చూడాలన్నారు. ప్రతినిధులు తిరిగి వెళ్లు వరకు వారితో ఉండాలన్నారు. ప్రోటోకాల్ పాటించడం, మంచి అణుకువ, క్రమశిక్షణతో పాటు టైమ్ మెయింటెయిన్ చేయాలన్నారు. సదస్సుకు వచ్చే ప్రతినిధులకు ఈవెంట్ గుర్తుండిపోయే విధంగా ఆతిధ్యాన్ని అందించాలన్నారు. లైజన్ అధికారులు ఫార్మల్ డ్రస్ కోడ్‌తో నీట్‌గా మెయింటెయిన్ చేయాలన్నారు. ప్రతీ రోజు సాయంత్రం నగరంలో పర్యాటక ప్రాంతాలను చూసేందుకు టూరిజం శాఖ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నదని, ఆసక్తిగల ప్రతినిధులను దగ్గర ఉండి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. మొదటిరోజు 24వ తేదీ సాయంత్రం ఎంజిఎం ఉడా పార్కులో ముఖ్యమంత్రి డెలిగేట్స్‌కు డిన్నర్ ఏర్పాటు చేస్తున్నారని, అక్కడ ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలన్నారు. రెండవ రోజు 25వ తేదీ సాయంత్రం నోవోటెల్ హెూటల్‌లో సిఐఐ సంస్థ ప్రతినిధులు డిన్నర్ ఏర్పాట్లను చేస్తున్నారన్నారు.

డీసీసీ ఫకీరప్ప మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సుకు పగడ్బందీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ విదేశాల నుండి హాజరయ్యే ముఖ్యమైన ప్రతినిధులకు ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. సదస్సు ప్రాంగణంలో జాయింట్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని లైజన్ అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వివరాలను తెలియజేయాలన్నారు. నగర మొత్తం మూడు వేలకుపైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సదస్సు ప్రాంగణంలో 78 సీసీ కెమెరాలను పెట్టడం జరిగిందన్నారు. నగరంలోగల 7 చెక్ పోస్టులలో ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేశామన్నారు. సుమారు 2,500 మంది పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తూ సదస్సు పరిధిలో 800 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలను తీసుకోవడం జరుగుతున్నదన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర రెడ్డి, ప్రోటోకాల్ అధికారులు పాల్గొన్నారు.

# హోదాలో ఉన్న ప్రయోజనాలు రాష్ట్రానికివ్వాల్సిందే

నుంచి అంతగా సాయం అందకపోయినా ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి చేశామన్నారు. మనం కష్టపడుతున్నాం కదా అని సాయం చేయమని కేంద్రం భావిస్తే కుదరదని..., మనకు జరిగిన అన్యాయానికి న్యాయం జరిగే వరకూ పోరాడాల్సిందేనని దిశానిర్దేశం చేశారు. మన కష్టం, మన తెలివితేటలు, ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అన్యాయం చేసింది కదా అని బీజేపీ న్యాయం చేస్తుంది అనుకుంటే ఆ పార్టీ కూడా అలానే ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయకుండా జాతీయ స్థాయిలో రెండు పార్టీలు ఎలా మనుగడ సాధించగలుగుతాయని ప్రశ్నించారు. కేంద్రంతో పోరాడుతూనే రాష్ట్రాభివృద్ధి కోసం కసిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలకు ప్రతి విమర్శ పార్టీ అజెండా కాదని.. ప్రజలకు వాస్తవాలు వివరించే దిశగా సాగాలని సూచించారు. అవిశ్వాస తీర్మానానికి 54 మంది మద్దతు కావాలన్న ఆయన..., కేంద్ర ప్రభుత్వానికి మెజారిటీ స్పష్టంగా ఉన్నప్పుడు అవిశ్వాసం పెడితే రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరతాయా అని ప్రశ్నించారు. అన్ని పార్టీల మద్దత కూడగట్టి కేంద్రంపై ఒత్తిడి పెంచితే రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర ప్రయోజనాలకోసం పోరాటానికి మేమెప్పుడూ సిద్ధమే

తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారని చినరాజప్ప పేర్కొన్నారు. అవిశ్వాసానికి కావాల్సినంత మంది ఎంపీల మద్దతు తానుకూడగడతానని పవన్‌కల్యాణ్ చెప్పిన నేపథ్యంలో.. జగన్‌కు తన నిబద్ధతను నిరూపించుకునే సమయం వచ్చిందన్నారు. భాజపా నేతలు మిత్రపక్షమైన తెదేపాపై విమర్శలు చేయడం తగదని చినరాజప్ప సూచించారు. సోమువీర్రాజు, పురంధేశ్వరి వంటి వారు భాజపా అధిష్టానం ఆదేశాలు కూడా పక్కన పెట్టి విమర్శలు చేయడం మంచిది కాదని హితవు పలికారు.

# డేటా సైన్స్‌లో విస్తృత ఉపాధి అవకాశాలు

జరిగింది. డాటా సైన్స్, కృత్రిమ మేధాశక్తి అంశాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా నాస్కామ్ 2017-18 సంవత్సరానికి ఐటీ రంగంపై నివేదికను విడుదల చేసింది. ఐటీ ఆదాయంలో 7.8 శాతం వృద్ధి ఉందని నాస్కామ్ పేర్కొంది. అంకురాలలో ప్రపంచంలోనే మన దేశం మూడో స్థానంలో ఉంది. అంకుర సంస్థల్లో వృద్ధి 25 శాతం వరకు ఉందని నాస్కామ్ నివేదికలో వెల్లడించింది. అంకురాలకు ఆర్థిక వనరుల సమీకరణ మరింత పెరగాల్సి ఉంది. ఐటీ, ఐటీ ఆధారిత రంగాల్లో ఈ ఏడాది కొత్తగా లక్ష ఉద్యోగాలు వచ్చాయి. వచ్చే ఏడాది మరో లక్ష ఉద్యోగాలకు అవకాశముంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రంగాల్లో వృద్ధి అధికంగా ఉంటుందని నివేదికలో పేర్కొంది.

### డేటా సైన్స్‌లో విస్తృత ఉపాధి అవకాశాలు: కేటీఆర్

ఐటీ విస్తరణకు తోడ్పడుతున్న నాస్కామ్‌కు మంత్రి కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకెళ్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఏఐసీవోఈ విషయంలో తెలంగాణే ముందడుగు వేసిందన్నారు. డేటా సైన్స్‌లో విస్తృత ఉపాధి అవకాశాలుంటాయన్నారు. డేటా సైన్స్ రంగంలో లక్షా 50 వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. అన్ని రంగాలతో డేటా సైన్స్‌కు ముడిపడి ఉందని చెప్పారు. వరల్డ్ ఐటీ కాంగ్రెస్ సదస్సు నిర్వహణలో నాస్కామ్ పాత్ర కీలకమైందన్నారు. డాటా సైన్స్, కృత్రిమ మేధాశక్తి అంశాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.

# టెట్‌కు ఏర్పాట్లు పూర్తి

ఏప్రిల్ 19న ఎడ్‌సెట్, లాసెట్, ఏప్రిల్ 22 నుంచి 25 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్, ఏప్రిల్ 26న ఎంసెట్ (బైపీసీ) పరీక్షను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మే 2న ఐసెట్, 3న ఈసెట్, మే 10 నుంచి 12 వరకు పీజీఈసెట్, మే 4 నుంచి పీఈ సెట్ నిర్వహించనున్నారు. నన్నయ్య విశ్వవిద్యాలయంలో అవినీతి, అక్రమాల ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

### టెట్‌కు ఏర్పాట్లు పూర్తి

బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఏర్పాట్లు పూర్తయ్యాయని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రేపటి నుంచి మార్చి 2 వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. మార్చి 17న టెట్ ఫలితాలను విడుదల చేస్తామన్నారు. బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు టెట్ నిర్వహిస్తామని తెలిపారు. ఏపీపీఎస్సీ ద్వారా డీఎస్సీ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు.

### జగన్‌కు వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యం

ఎన్డీయేకు మిత్రపక్షంగా ఉండి కూడా పార్లమెంట్‌లో తమ పార్టీ ఎంపీలు ఆందోళన చేశారని గంటా గుర్తు చేశారు. విభజన హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. అన్ని రాష్ట్రాలకు ఇస్తున్నవే రాష్ట్రాలకు ఇస్తున్నారు తప్ప కొత్తగా ఇచ్చిందేమీ లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా అన్ని పక్షాలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌కు వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమైతే సీఎం చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని గంటా అన్నారు.

# విష వాయువు బాధిత కుటుంబాలకు వెంటనే పరిహారం

చెన్నై : శ్రీపెరంబుదూర్‌లో విషవాయువు సోకి మరణించిన ముగ్గురి కుటుంబాలకు వెంటనే రూ.10 లక్షల చొప్పున నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మద్రాసు హైకోర్టు ఆదేశించింది.

శ్రీపెరంబుదూర్‌లో గత వారం సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేయడానికి దిగిన ముగ్గురు పారిశుధ్య కార్మికులు విష వాయువు సోకి మరణించారు. వారికి ప్రభుత్వం ఇంకా నష్ట పరిహారం అందించలేదని 'పాడం' సంస్థ నిర్వాహకుడు నారాయణన్ మద్రాసు హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇందిరాబెనర్జీ, న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ కుతూస్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందిం చింది. సెప్టిక్ ట్యాంకులను మనుషులతో శుభ్రం చేయించ కూడదని సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే ఆదేశించిందని, దానిని పూర్తిస్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. దీని గురించి ప్రజల్లో తగిన అవగాహన లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణను న్యాయమూర్తులు ఆమోదించ లేదు. శ్రీపెరంబుదూర్‌లో విషవాయువు సోకి మరణిం చిన ముగురి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందిం చాలని ఆదేశించారు.

# యెడ్ల గురుమూర్తి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



సింహాచలంః ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాయుపుత్ర వ్యాయామ శాల స్థాపకుడు యెడ్ల గురుమూర్తి కుటుంబానికి మంత్రి గంటా శ్రీనివాసరావు మరియు భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ విజయబాబు ఆదేశాల మేరకు చంద్రన్న బీమా పథకంలో తక్షణ సాయం కింద 5 వేల రూపాయల నగదును మృతిని భార్య యెడ్ల ఈశ్వరమ్మకు స్థానిక టిడిపి నాయకుడు మరియు కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కర్రి అప్పలస్వామి మరియు టిడిపి 72వ వార్డు ప్రెసిడెంట్ పి వి నరసింహం తదితరులు నగదును అందజేశారు. వీరితో పాటుగా జన్మభూమి కమిటీ సభ్యులు మేకల కాసుగోపాల్, లొడగల రామ లక్ష్మి, విజినిగిరి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బక్కన్నపాలెంలో గీతం ఎన్ఎస్ఎస్ శిబిరం

సాగర్‌నగర్ : స్థానిక మధురవాడ లోని బక్కన్నపాలెం లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గీతం జాతీయ సేవా పథకం వలంటీర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ మరియు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన దాదాపు 70 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాఠశాల బాలలకు శాస్త్ర విజ్ఞానంపై ప్రదర్శనను నిర్వహించడంతో పాటు యోగా తరగతులు, బాలికలకు ఆత్మరక్షణా పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కలిగించడంతో పాటు బాలికా విద్య ప్రాధాన్యతను, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం తేలికగా అర్థం చేసుకునే పద్ధతులను వివరించారు. ఈ ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్,మెకానికల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్. సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.హెచ్ అనిల్ కుమార్ తదితరులు పాఠశాలకు అవసరమైన వివిద విద్యా ఉపకరణాలతో పాటు విద్యార్థులకు పుస్తకాలను,పెన్నులను అందజేశారు పాఠశాలలో బ్లాక్ బోర్డులకు పెయింటింగ్ ద్వారా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వినియోగంలోకి తెచ్చారు. పాఠశాల ఆవరణలో మురుగు నీటి పారుదల వ్యవస్థను బాగు చేసి దెబ్బ తిన్న పాఠశాల ప్రహారి గోడకు మరమ్మత్తులు చేశారు. నోటు పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేపట్టిన కార్యక్రమాలను ప్రిన్సిపాల్ అభినందించారు.

# ఎంజిఎం పార్కులో ప్రతినిధులకు ఘనంగా రాత్రి విందు

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఈనెల 24,25,26 తేదీల్లో విశాఖలో జరుగనున్న పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు విచ్చేసే ప్రతినిధు లకు 24వతేదీ రాత్రి ఘనంగా విందు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఎంజిఎం పార్కును ఆయన సందర్శించి అక్కడ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. భాగ స్వామ్య సదస్సుకు హాజరయ్యే ప్రతినిధు లందరికి 24వతేదీ రాత్రి ఎంజిఎం పార్కులో విందు ఇస్తున్న నేపథ్యంలో ఆ పార్కు పరిసర ప్రాంతాలన్నీ సుందరంగా తీర్చిదిద్దాలని వుడా కార్యదర్శి శ్రీనివాస్‌ను ఆయన ఆదేశించారు. పార్కును పరిశుభ్రంగా వుంచాలని, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, రౌండ్ టేబుళ్లలో సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతినిధులకు ఆహ్లాదం, ఆనందం కలిగించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పర్యాటకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.శ్రీనివాస్‌ను ఆదేశించారు.

ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, వుడా కార్యదర్శి శ్రీనివాస్, పర్యాటకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, జిల్లా పర్యాటకశాఖ అధికారి ఆర్.పూర్ణిమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ రంగ ఉద్యోగుల విద్యా ప్రదాయిని ఏయూ

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విశాఖపట్నం : రక్షణ రంగ ఉద్యోగులకు ఉన్నత విద్యా ప్రదాయినిగా ఆంధ్రవిశ్వవిద్యాలయంనిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న ఫైర్‌సేఫ్టీపై మూడు నెలల సర్టిఫికేట్ కోర్సును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలో పరిశ్రమలు అంధికంగా ఉన్నాయని, వీటిలో రక్షణ రంగ ఉద్యోగులకు అవసరమైన ప్రత్యక్ష శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఆచార్యుల నుంచి పూర్తిస్థాయిలో జ్ఞానాన్ని పొందే ప్రయత్నం జరగాలన్నారు. వర్సిటీలో ప్రత్యేకంగా విదేశీ భాషల విభాగాన్ని నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో ఆరు నెలల కోర్సును నిర్వహించడానికి ప్రయత్నం జరుగుతోందన్నారు. రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి మాట్లాడుతూ సత్యమే దైవమని,మానవత్వమే మతమన్నారు. రక్షణ రంగ ఉద్యోగులు వర్సిటీలో ఉండే సమయంలో శాస్త్ర సబంధ అంశాలతో పాటు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకో వాలన్నారు.

ఆధ్యాత్మిక ధామంగా భారత్ నిలుస్తుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్.అవధాని మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల ప్రగతిని వివరించారు. కెమికల్ ఇంజనీరిగ్ విభాగాధిపతి ఆచార్య ఎస్.వి నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే మూడు కోర్సులను విజయవంతంగా పూర్తిచేసామన్నారు. నాల్గవ కోర్సులో పాల్గొనడానికి భూటాన్ రాయల్ ఆర్మీ సైనికులు హాజరుకావడం మంచి పరిణామమన్నారు. ఏయూ రక్షణ రంగ సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ కల్నల్ లారెన్స్ తది తరులు ప్రసంగించారు.

అనంతరం కోర్సు సిలబస్‌ను వీసీ నాగేశ్వర రావు విడుదల చేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, అధ్యాపకులు, రక్షణ రంగ ఉద్యోగులు, రాయల్ భూటాన్ ఆర్మీకి చెందిన ఆరుగురు సైనికులు హాజరయ్యారు.

# అవంతి ఫార్మసీ లో ప్రారంభమైన ఐక్య 2కె18 జాతీయసదస్సు




భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఫార్మసీ లో ఐక్య 2కె18 జాతీయసదస్సుకు ముఖ్యఅతిది గా ఐ.పి.ఎ. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి..వి.నారాయణ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రాథమిక స్థాయి నుండి మాధ్యమిక స్థాయి వరకు విద్యావిధానం కార్పరేట్ సంస్కృతి మూలంగా బట్టి పద్ధతి కి మార్కులు సమపార్జనకు అధిక ప్రాధ్యా నం ఇస్తున్నారని అన్నారు. అవంతీకళాశాల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు అవంతి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మనదేశంలో ఫార్మసీ అభ్యసించిన పట్టబద్రులకు ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో వైద్యసేవలు అందించు టకు కృషిచెయాలని ఆయన అన్నారు.ఇందు లో కె.వి..వి.రాజు ఎ.యు. మాజీ సైన్ టిస్ట్ సత్య నారాయణ, కళాశాల జనరల్ సెక్రెటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఇ.శ్రావణ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.వి.ఎస్.నంధిష్, డైరెక్టర్లు ఎ .చంద్రశేఖర్, ఎస్.వి.రాఘవరావు లు పాల్గొన్నారు.

# బి.ఎన్.రోడ్డులో రెండు ఆటోలు ఢీ

## ప్రయాణీకులకు తీవ్ర గాయాలు



చోడవరం : చోడవరం-మాడుగుల బి.ఎన్.రోడ్డులో బొడ్డేరు వంతెన వద్ద ఎదురెదురుగా వస్తోన్న రెండు ఆటోలు మంగళవారం ఢీ కొన్న సంఘటనలో ఐదుగురు ప్రయాణీకులు తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్రంగా గాయపడిన వారిలో సింగంపల్లి పైడితల్లమ్మ (ఎల్.బి.పట్నం), కిల్లి మాధవి (అనకాపల్లి), ఎస్.లలిత లక్ష్మి (ఉపాధ్యాయురాలు, విశాఖ), పి.రమ (ఉపాధ్యాయురాలు, విశాఖ), ఎస్.లక్ష్మి (అడ్డూరు)లు ఉన్నారు. చోడవరంకు చెందిన ఆటో (ఎపి31 టిఎ 692) మాడుగుల వరకు కొందరు ప్రయాణీకులను ఎక్కించుకొని వెళుతుండగా, రావికమతంకు చెందిన బుర్ర లోవరాజు ఆటో (ఎపి31 టిజి 2235) పొడవాటి కర్రల లోడు వేసుకొని చోడవరం వైపు వస్తున్నాడు. బొడ్డేరు వంతెన వద్దకు వచ్చేసరికి కర్రల లోడు ఆటో ఢీ కొనడంతో ప్రయాణీకుల ఆటో పల్టీలు కొట్టి రోడ్డుసైడుకు తిరగబడిపోయింది. ఈ నేపథ్యంలో అందులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. మాడుగుల మండలం కె.జె.పురంలో పనిచేసి విశాఖకు బదిలీపై వెళ్లిన జెడ్పీ.హైస్కూలు ఉపాధ్యాయురాళ్లు అక్కడ ఓ ఫంక్షన్లో హాజరయ్యేందుకు వెళుతున్నట్లు తెలిపారు. వీరిలో కిల్లి మాధవి, సింగంపల్లి పైడితల్లమ్మలు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రమాదంలో గాయపడిన వారిని 108 వాహనంలో చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.

### 22న ఈబిసి ఇంటర్వ్యూలు

రోలుగుంట : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీన ఈబిసి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ కె.శచీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు ఈబిసి కుల ధృవీకరణపత్రం, పదో తరగతి మార్కుల జాబితా, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు జెరాక్స్‌లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు.


## బ్రేకు వ్యాన్లు లీజింగ్

టెండరు నోటీసు నెం. WCH/5/Leasing SLR/18, తేదీ: 13.02.2018

పని పేరు

రిజిష్టర్డు లీజుదారులకు బ్రేకు వ్యాన్లు (SLRల/SLRDల)యొక్క పార్సిల్ స్థలం లీజుకు ఇచ్చుట.

4 / 5 టన్నులు పరిమాణం తీసుకువెళ్ళే SLRలు/SLRDలు యొక్క 48 రైళ్ళ జాబితా

| వరుస నెం. | రైలు నెం. | స్టేషన్స్ / రూటు మధ్యన: నుండి | వరకు | దూరం కి॥మీ | రిజర్వు ధర (₹) |
|---|---|---|---|---|---|
| 1 | 12807 | విశాఖపట్నం | హజరత్ నిజాముద్దీన్ | 1910 | 24056.00 |
| 2 | 12805 | విశాఖపట్నం | సికింద్రాబాద్ వయా తెనాలి | 689 | 5846.00 |
| 3 | 17240 | విశాఖపట్నం | గుంటూరు | 383 | 3789.00 |
| 4 | 12717 | విశాఖపట్నం | విజయవాడ | 351 | 4232.00 |
| 5 | 17488 | విశాఖపట్నం | తిరుపతి | 736 | 10993.00 |
| 6 | 18518 | విశాఖపట్నం | కోర్బా | 728 | 10860.00 |
| 7 | 22820 | విశాఖపట్నం | భువనేశ్వర్ | 443 | 7363.00 |
| 8 | 18507 | విశాఖపట్నం | అమృత్‌సర్ | 2575 | 29593.00 |
| 9 | 18302 | రాయగడ | సంబల్‌పూర్ | 322 | 4807.00 |
| 10 | 18448 | జగదల్‌పూర్ | భువనేశ్వర్ | 785 | 11628.00 |
| 11 | 12727 | విశాఖపట్నం | హైదరాబాద్ | 711 | 10737.00 |
| 12 | 12803 | విశాఖపట్నం | హజరత్ నిజాముద్దీన్ | 2093 | 25574.00 |
| 13 | 18006 | కోరాపుట్ | హౌరా | 1163 | 13175.00 |
| 14 | 20811 | విశాఖపట్నం | నాందేడ్ | 973 | 9386.00 |
| 15 | 18519 | విశాఖపట్నం | లోకమాన్య తిలక్ టెర్మినస్ వయా విజయవాడ | 1501 | 13727.00 |
| 16 | 18108 | కోరాపుట్ | రూర్కెల | 645 | 5239.00 |
| 17 | 18512 | విశాఖపట్నం | కోరాపుట్ | 358 | 4232.00 |
| 18 | 18511 | కోరాపుట్ | విశాఖపట్నం | 385 | 4458.00 |
| 19 | 22847 | విశాఖపట్నం | లోకమాన్య తిలక్ టెర్మినస్ వయా రాయ్‌పూర్ | 1650 | 14451.00 |
| 20 | 22854 | విశాఖపట్నం | షాలిమార్ | 880 | 13064.00 |
| 21 | 22874 | విశాఖపట్నం | దిఘా | 929 | 13761.00 |
| 22 | 18212 | జగదల్‌పూర్ | దుర్గ్ | 658 | 5304.00 |
| 23 | 18503 | విశాఖపట్నం | షిర్డీ సాయి నగర్ | 1401 | 13023.00 |
| 24 | 22869 | విశాఖపట్నం | మద్రాస్ | 781 | 11628.00 |
| 25 | 20816 | విశాఖపట్నం | టాటానగర్ | 864 | 8498.00 |
| 26 | 18567 | విశాఖపట్నం | కోల్లాం | 1587 | 12028.00 |
| 27 | 18501 | విశాఖపట్నం | గాంధీధామ్ | 2110 | 14731.00 |
| 28 | 18573 | విశాఖపట్నం | భగత్-కి-కోఠి | 2069 | 14492.00 |
| 29 | 22801 | విశాఖపట్నం | చెన్నై | 804 | 8080.00 |
| 30 | 22810 | విశాఖపట్నం | పరదీప్ | 553 | 5742.00 |
| 31 | 22415 | విశాఖపట్నం | న్యూ ఢిల్లీ | 2095 | 24222.00 |
| 32 | 58528 | విశాఖపట్నం | రాయపూర్ | 528 | 8276.00 |
| 33 | 58504 | విశాఖపట్నం | రాయగడ | 186 | 2844.00 |
| 34 | 58503 | రాయగడ | విశాఖపట్నం | 186 | 1422.00 |
| 35 | 58538 | విశాఖపట్నం | కోరాపుట్ | 358 | 2116.00 |
| 36 | 58537 | కోరాపుట్ | విశాఖపట్నం | 358 | 2116.00 |
| 37 | 58501 | విశాఖపట్నం | కిరందూల్ | 472 | 5141.00 |
| 38 | 58502 | కిరందూల్ | విశాఖపట్నం | 472 | 2570.00 |
| 39 | 58526 | విశాఖపట్నం | పలాస | 203 | 3029.00 |
| 40 | 58530 | విశాఖపట్నం | దుర్గ్ | 565 | 8728.00 |
| 41 | 57226 | విశాఖపట్నం | విజయవాడ | 351 | 4232.00 |
| 42 | 57256 | విశాఖపట్నం | కాకినాడ టౌన్ | 165 | 1323.00 |
| 43 | 57230 | విశాఖపట్నం | మచిలిపట్నం | 373 | 2191.00 |
| 44 | 57272 | రాయగడ | విజయవాడ | 536 | 2796.00 |
| 45 | 58302 | కోరాపుట్ | సంబల్‌పూర్ | 495 | 2117.00 |
| 46 | 58418 | నౌపద | పూరీ | 281 | 1797.00 |
| 47 | 58506 | విశాఖపట్నం | నౌపడ | 177 | 1334.00 |
| 48 | 58505 | నౌపద | విశాఖపట్నం | 177 | 1334.00 |

**రైలు నడిచేది:** వ.నెం. 1: [మంగళవారం, బుధవారం, గురువారం, శనివారం & ఆదివారం (వారానికి అయిదు రోజులు)], వ.నెం. 2 నుంచి 7, 9 నుంచి 11, 13, 15, 16 & 31 నుంచి 48 (ప్రతిరోజు). వ.నెం. 8 [సోమవారం, గురువారం, & శుక్రవారం (వారానికి మూడు రోజులు)], వ.నెం. 12 & 17 [సోమవారం & శుక్రవారం (వారానికి రెండు రోజులు)], వ.నెం. 14 [మంగళవారం, బుధవారం & శనివారం (వారానికి మూడు రోజులు)], వ.నెం. 18 [మంగళవారం & శనివారం (వారానికి రెండు రోజులు)], వ.నెం. 19, 25 & 30 [ఆదివారం (వీక్లీ)], వ.నెం. 20 [బుధవారం (వీక్లీ)], వ.నెం. 21, 23 & 26 నుండి 28 [గురువారం (వీక్లీ)], వ.నెం. 22 [సోమవారం, బుధవారం & శుక్రవారం (వారానికి మూడు రోజులు)], వ.నెం. 24 [సోమవారం (వీక్లీ)], వ.నెం. 29 [శుక్రవారం (వీక్లీ)].

**లీజుకు ఇవ్వు స్థలం & కంపార్టుమెంట్:** వ.నెం. 1, నుంచి 6 వరకు, 8, 10, 12, 14, 15, 17 నుంచి 21, 23 నుంచి 30 వరకు & 32 నుండి 44 [10 టన్నులు (ప్రతి కంపార్ట్‌మెంట్‌లో 5 టన్నులు), వ. నెం. 7 & 11 (ఒక కంపార్ట్‌మెంట్ టన్నులు) వ. నెం. 9, 13, 16, 22, 45 నుంచి 48: [8 టన్నులు (ప్రతి కంపార్ట్‌మెంట్‌లో 4 టన్నులు), వ. నెం. 31: (3.9 టన్నులు ఒక కంపార్ట్‌మెంట్)

| | |
|---|---|
| బయానా | : ₹ 1,00,000/- |
| టెండరు డాక్యుమెంట్ల ఖరీదు | : ₹ 1,000/- + 18% జిఎస్‌టి |
| టెండరు డాక్యుమెంట్లు జారీ చేయు ఆఖరు తేదీ & సమయం: | : 26.03.2018 (17.00 గంటల వరకు) |
| టెండరు డాక్యుమెంట్లు దాఖలు చేయు ఆఖరు తేదీ & సమయం | : 27.03.2018 (15.00 గంటల వరకు) |
| టెండర్లు తెరచు తేదీ & సమయం | : 27.03.2018 (15.30 గంటలకు) |

టెండరు డాక్యుమెంట్లు లభించు ఆఫీసు: **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, డివిజనల్ మేనేజర్ వారి కార్యాలయం, దొండపర్తి, విశాఖపట్నం-04,** టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైట్: **www.eastcoastrail.indianrailways.gov.in** నందు కూడ లభిస్తాయి.

ఏవైన తదుపరి విచారణ మరియు వివరణ కొరకు దయచేసి సంప్రదించండి: డివిజనల్ రైల్వే మేనేజర్ వారి కార్యాలయం నందలి సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, దొండపర్తి, విశాఖపట్నం-04.

PR-728/I/17-18

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**


### నేడు, రేపు మెగా ఉద్యోగ మేళా

యలమంచిలి రూరల్ : స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె.మాల్యాద్రి తెలిపారు. జవహార్ నాలెడ్జ్ సెంటరు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మేళాకు కళాశాలలో చదువుతున్న మూడు సంవత్సరాల విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు హాజరు కావచ్చునని చెప్పారు. ఐసిఐసిఐ, యురేకా, పోర్స్, ఇన్వోవ్, శుభగృహ, ఎజైల్ రెమిడీస్ ఎల్ఎల్‌పి కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని చెప్పారు.

### *మే 10 నుంచి గీతం దూరవిద్య కోర్సుల పరీక్షలు*

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (సిడిఎల్) నిర్వహిస్తున్న పోస్టు గ్రాడ్యూయేట్, అండర్ గ్రాడ్యుయేట్, పి.జి.డిప్లొమ కోర్సుల పరీక్షలను మే 10 వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు సిడిఎల్. డైరెక్టర్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు .గీతం వెబ్‌సైట్ సిడిఎల్.జిఐటిఎఎమ్.ఇడియు ద్వారా దరఖాస్తులను పంపవచ్చునన్నారు.ఏవిధమైన అపరాధ రుసుమ లేకుండా మార్చి 10 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

చోడవరం : భవన నిర్మాణ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో మంగళవారం చోడవరం సహాయ కార్మిక సంక్షేమాధికారి కార్యాలయం వద్ద వారు ఆందోళనకు దిగారు. ఈ మేరకు బాల గణపతి తాపీ మేస్త్రి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కొసర తాతారావు మాట్లాడుతూ 1996 కార్మిక చట్టాన్ని అమలు చేయాలన్నారు. 60 సంవత్సరములు దాటిన కార్మికులకు నెలకు రూ.3000లు ఫించను ఇవ్వాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను వాడుకొన్న రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వాటిని చెల్లించి, ఆ నిధులను కార్మిక సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. చంద్రన్న భీమాతో ముడి పెట్టకుండా కార్మికుల క్లెయిములన్నింటిని సంక్షేమ బోర్డుద్వారానే పరిష్కరించాలని తెలిపారు. సంక్షేమ బోర్డులో నమోదు చేసుకున్న వారికి నెలలోపు గుర్తింపు కార్డులివ్వాల్సిందిగా కోరుతున్నారు. ప్రతీ నెల కార్మిక బోర్డు సమావేశాలు జరిపి, సమస్యలను తక్షణం పరిష్కరించవలసిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు చోడవరం సహాయ కార్మిక సంక్షేమాధికారఇ చంద్రమౌళికు వినతిపత్రం అందజేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెమ్మె బాబ్జి, శ్రీను, అప్పలనాయుడు, రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## క్లయిమ్‌లు, పెండింగ్ కార్డులు వెంటనే ఇవ్వాలి

## సిఐటియు ధర్నా

విశాఖపట్నంః భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లు వెంటనే చెల్లించాలని, సంక్షేమ కార్డులు వెంటనే పంపిణీచేయాలని నేడు అక్కయ్యపాలెంలో ఉన్న లేబర్ కార్యాలయం వద్ద విశాఖ జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ధర్నా నిర్వహించింది. ఈ ధర్నానుద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు పని గ్యారంటీ, భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను ఇతర కార్మికుల సంక్షేమం కోసం చంద్రన్న బీమాకు తరలించడం దుర్మార్గమన్నారు. 60 ఏళ్లు దాటిన కార్మికులకు ప్రక్కరాష్ట్రాల్లో పింఛను ఇస్తున్నా, మన రాష్ట్రంలో దాన్ని అమలు చేయడం లేదన్నారు. అందరికీ ఇళ్లు కడుతున్నా వీరికి మాత్రం సొంతిళ్లులు లేవు. తక్షణమే ప్రభుత్వం ఈ రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం లేబర్ అధికారులను కలిసి వినతపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పి.అనసూయ, డి.ప్రకాష్, కె.పెంటారావు, ఎం.రాము, డి.చిట్టిబాబు, వి.జగదీశ్వరావు, ఎం.స్వామినాయుడు, కె.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె

## విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక .. నేటి నుండి గాంధీ విగ్రహం వద్ద ధర్నా

విశాఖపట్నంః విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం శూన్యమైందని, అందుకే తప్పని సరి పరిస్థితులలో ముందు చెప్పినట్లుగా మేమంతా నిరవధిక సమ్మె చేస్తున్నామని విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి.కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జివిఎంసి కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద కార్మికులంతా కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ గత 6 నెలల నుంచి వివిధ రూపాలలో ఆందోళన, పోరాటాలు జరిగాయని, జనవరి 27 నుంచి నిరవధిక సమ్మెకు విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చిందని, కాని జనవరి 24న యాజమాన్యం ఐక్యవేదికతో చర్చలు జరిపి సమస్యలపట్ల సానుకూలంగా వున్నామని సమ్మెను తాత్కలికంగా వాయిదా వేయాలని కోరిందన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 20 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వానికి, యాజమాన్యానికి తెలియజేశాయన్నారు. అందుకే ఈ నిరవధిక సమ్మె చేయడం జరుగుతోందని తెలియజేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ విధానాన్ని రద్దుచేయాలని, థర్డ్‌పార్టీ విధానాన్ని రుద్దచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి రూ.20లక్షల నష్టపరహారం చెల్లించాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మె జరుగుతోందన్నారు. కార్మికులు పోరాడితే ఖచ్చితంగా విజయం సాధిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ప్రేమచంద్రశేఖర్, సత్యారావు, జెఏసి నాయకులు టి.పరశురాం, శారద, రాఘవి, వి.మహేష్, శివారెడ్డి, కేదారి ఈశ్వరరావు, రామకృష్ణ, శ్రీనివాస్, అవతారం, పరమేష్, జానకి రామకృష్ణ, అచ్చెంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఈనెలాఖరులోపు జిల్లాను ఓడిఎఫ్ గా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: ఈనెలాఖరులోపల జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత (ఓడిఎఫ్) గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై వున్నదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్వచ్ఛ విశాఖ ఓడిఎఫ్‌లో భాగంగా స్వచ్ఛభారత్‌మిషన్ (గ్రామీణ) మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, ఎంఆర్‌ఓలు, ఇఓఆర్‌డిఓలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైదాన ప్రాంత మండలాలలో ఫిబ్రవరి 25 నాటికి, ఏజెన్సీ ప్రాంత మండలాలలో మార్చి 15లోపల మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా ప్రగతి, ఆలస్యానికి గల కారణాలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. మన గ్రామం-మన విశాఖలో భాగంగా మండల బృందం విస్తృత పర్యటనలు చేయాలన్నారు.

ఆర్‌డబ్ల్యుఎస్‌ఇ మెహర్ ప్రసాద్ మాట్లాడుతూ 1,39,879 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యేయని, మిగిలినవి వివిధ దశలలో వున్నాయని తెలిపారు.

**ఉపాధి హామీ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

జిల్లాలో అమలు జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండలస్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40రోజులలో లేబర్ బడ్జెట్ పెరగాలన్నారు. అనంతగిరి, చింతపల్లి మండలాలలో పనులకు సరియైన రీతిలో కూలీలు రావడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ విధంగా ఏ మండలంలో జరిగిన సహించేది లేదని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తపరిచారు.

ప్రతి మండలంలోను ఉపాధిహామీప నులు చురుగ్గా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, రవిపట్టం శెట్టి, కల్యాణ చక్రవర్తి, జయప్రకాష్ నారాయణ, మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడివోలు, ఎంఆర్‌ఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నర్సీపట్నం : నర్సీపట్నం విశాఖ కోఆపరేటివ్ బ్యాంకులో మంగళవారం విశాఖపట్నం కేర్ హాస్పటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నర్సీపట్నం ట్రాఫిక్ ఎస్సై మురళీధర్ ప్రారంభించారు. అనంతరం మురళీధర్‌కు వైద్య పరీక్షలు చేశారు. కేర్ హాస్పటల్ వైద్యులు డా.ఎస్.ఎన్.జగదీష్ పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూజా, కృప, తులసి, కోఆర్డినేటర్ సతీష్, కోఆపరేటివ్ జోనల్ మేనేజర్ పి.శ్రీనివాస్, మేనేజర్ కె.సత్యనారాయణ, వెలగా నారాయణరావు, ఆళ్ల వర ప్రసాద్ 300 మంది రోగులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఎస్సై మురళీధర్

# రూ.30 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు

## ప్రారంభోత్సవం చేసిన ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప





విజయనగరం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఎల్.కోట మండల కేంద్రంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. మండల కేంద్రంలోని బిసి కాలనీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ.7.5 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనానికి అదేవిధంగా రూ.7.5 లక్షల వ్యయంతో ఎస్‌సి కాలనీలో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.13.50 లక్షలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రూ.1.50 లక్షలు పంచాయతీ నిధులు కలిపి మొత్తం రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోళ్ల వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కొరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ సంగం నాగమణి, వైస్ ఎంపిపి మల్ల కొండమ్మ, ఆర్‌డిఓ జె.వి.మురళి, డిఎస్‌పి ఎ.వి.రమణ, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారిని ఆదుకోండి

విశాఖపట్నం: ఆడుతూ... కేరింతలు కొడుతూ అమ్మఒడిలో ఆడుకోవల్సిన ఆరేళ్ళ చిన్నారిని కాన్సర్ మహమ్మారి వ్యాపించింది. గత మూడేళ్లుగా పెందుర్తి కృష్ణరాయపురంలో వుంటున్న ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఒక్కగానొక్క కుమారుడు అన్షుకుమార్ కాన్సర్ వ్యాధితో పోరాడుతున్నాడు. ఆ చిన్నారిని కాపాడుకోవాలని ఆ నిరుపేద తల్లిదండ్రులు దాతృత్వం కలిగిన దాతలు కోసం మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో చిన్నారి అన్షుకుమార్ నాయనమ్మ చంద్రమణి నాయక్, తాత ఎస్‌సి నాయక్‌లు విలేకర్ల సమావేశం నిర్వహించారు.

కాళ్ళు చేతులు నొప్పి రావడంతో ఆసుపత్రిలో చూపించగా ట్రీట్‌మెంట్ జరుగుతుండగా ఇంకా తరచూ రావడంతో వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించగా కాన్సర్ వుందని తేలిందన్నారు. విరాళం ఇవ్వదలిచిన వారు ఎస్‌సి నాయక్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వేపగుంట బ్రాంచ్, విశాఖపట్నం. అకౌంట్ నెంబరు 10932 483518కు లేదా ఎ.భాస్కరరావు స్టేట్ బ్యాంకు దొండపర్తి బ్రాంచ్, విశాఖపట్నం. అకౌంట్ నెంబర్ 10667484320 పంపి చిన్నారిని కాపాడాలని కోరారు.

తమ ఫోన్ నెంబర్లు 9052873191, 9398773299 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో సామాజిక వేత్త చిన్నారి బంధువు ఎ.భాస్కరరావు పాల్గొన్నారు.



అన్షుకుమార్

# ఘనంగా శ్రీ దుర్గాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం



సబ్బవరం: మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీలోని 5 గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవమైన భక్తులు అడిగిన కోర్కెలు తీర్చే తల్లి శ్రీ దుర్గాలమ్మ తల్లి తీర్థం మంగళవారం ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించు కున్నారు

. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం 5 గరంటలకు డప్పులు, వాయిద్యాలు నడుమ స్వామి గరిడీలు, చిడతలతో భారీ మందుగుండుతో అంగరంగ వైభవంగా తీర్థ మహోత్సవం జరిగింది. రాత్రి 7 గంటలకు డాన్స్ బేబి డాన్స్ అను సాంస్కృతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కోరాడ శ్రీనువాసరావు, బర్ల రమణ, నాని, గెడ్డం కృష్ణ, పల్ల తాతారావు, ఎం.అక్కుబాబు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో కాంగ్రెస్ ఆత్మగౌరవ దీక్ష

పెద్దాపురం: ఈనెల 22న పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద పెద్దాపురం నియోజకవర్గ ఆత్మగౌరవ దీక్ష నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి తుమ్మల దొరబాబు తెలిపారు. ఏపికి ప్రత్యేక హోదా కల్పిస్తామని, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం కల్పించలేదని, బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. పోలవరానికి నిధులు కేటాయించకపోవడం, విభజన చట్టంలోని అంశాలను పక్కన పెట్టడం దారుణమన్నారు. దీనికి నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంతం నానాజీ తదితరులు పాలొనెదరని తెలిపారు.

# భజన శిక్షణ పూర్తయిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేత



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానము అధ్వర్యంలో భజన శిక్షణ తరగతులకు రోలుగుంట ,గోలుగొండ ,మునగపాక ,ఎస్ రాయవరం ,రాంబిల్లి ,డుంబ్రిగుడ మొదలగు మండలాలనుంచి వచ్చిన 11 మంది శిక్షణార్థులుకు తమశిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఆలయ ఏఈ ఓ అరె వి ఎస్ ప్రసాద్ వారికి శిక్షణ సర్టిఫికెట్స్ భజన గురువులకు అందజేయటం జరిగింది.

# సబ్‌జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి శ్రీహరి




విజయనగరం : స్థానిక సబ్‌జైలును సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీహరి మంగళవారం సందర్శించారు. సబ్‌జైలులో వున్న రిమాండు ముద్దాయిలకు, శిక్షపడిన ముద్దాయిలకు అందుతున్న సదుపాయాల గురించి ఆరాతీశారు. భోజన సదుపాయాలు, ఆరోగ్యం, న్యాయ సహాయం మొదలగు వాటి గురించి వివరించారు. ఆర్థిక స్తోమతలేని ముద్దాయిలకు ఉచిత న్యాయ వాదిని ఏర్పాటు చేయుట తదితర విషయాలపై చర్చించారు. ఈ జైలులో రిమాండులో ఉన్న 49 మంది పురుషులు, ఇద్దరు స్త్రీలు, శిక్షపడి ఐదుగురు పురుషులు, ఒక స్త్రీ మొత్తం 57 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు ఎఎస్‌ఐ జి.ఎస్.ఆర్.పాత్రో, పేనల్ లాయర్ జి.మదుసూదనరావు తదితరులు ఉన్నారు.

# వైభవంగా పరవాడ పరదేశమ్మ పండుగ



పరవాడ:మండలకేంద్రమైనపరవాడలో గల పరదేశమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. పెందుర్తి నియోజకవర్గ ఇనచార్జి బండారుఅప్పలనాయుడు, జిల్లాప్రాదేశికసభ్యులు పైలజగన్నాధరావు,అహరభద్రతసలహమండలిసభ్యులుపైలసన్యాశిరాజు, పరవాడ సర్పంచ్ చుక్కరామునాయుడు, పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్రపదానకార్యదర్శి మరియుఎంపిటిసిసభ్యులు పైల శ్రీనువాసురావు,ఎంపిటిసిసిరపురపు అప్పలనాయుడు, జన్మభూమి కమిటిమెంబర్ రెడ్డిశ్రీనువాసురావు, పరవాడ మండల ప్రదాన కార్యదర్శి పైలరామచంద్ర రావు,పైలసన్యాశిరావుమాష్టర్ , ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధనకు భారీస్పందన లభించింది. ఈ అన్నసమారాధనకుగ్రామం భక్తులు ఈఅన్నసమారాధనలో పోల్గొని ప్రసాదం స్వీకరించారు. అనంతరము సాయంత్రము కొలాటములు, చిటికలు భజనలుప్రజలునుఎంతగానో అకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో రెడ్డిఎర్నియుడు, రాజానసత్యం, రెడ్డిచిన్నా, రెడ్డినాగేశ్వరావు, రెడ్డి వెంకటరావు, వర్రిహరి,పైలసీతారామ్ , పైలసురేష్ ,గండిమహేష్, రెడ్డి వారి కుటుంబసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE**

**O S 158/2016**

**Between:**

**State Bank of India, Munagapaka Branch, Rep.by its Branch Manager, Munagapaka ...Plaintiff**

**And:**

**Dhanalakshmi Self Help group Munagapaka and others ...Defendants**

**To**

**Defendant -8**

**Shaik Meerabee W/o. Dharya, aged about 40 years, Residing at Munagapaka Village and same Mandal, Visakhapatnam District.**

Please take notice that the above matter stands posted to dt **27-02-2018** for your appearance. You should appear in person or through and advocate at **10.30 AM** on the above said date in the above court. If you fail to appear on the said date. The above matter will be decided in your absence and set exparte.

**V.VISWANADHAM,**
**BHANUMATI,**
**Advocates,**
**Visakhapatnam.**

# ఘనంగా రామచంద్రమ్మ జాతర



పరవాడ:పరవాడ మండలము వాడచీపురపల్లి గ్రామంలో మంగళవారము రామచంద్రమ్మ పండుగ అంగరంగవైభవంగా జరిగింది. భక్తులు వేకువజామునుండే అలయం వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, పరవాడజిల్లాప్రాదేశికసభ్యులు పైలజగన్నాద రావు, అహరభద్రత సలహా మండలిసభ్యులుపైల సన్యాశిరాజు తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము కరాటీ, వాలీబాల్ పోటీల్లో గెలిపొందిన విజేతలుకు బహుమతులును అందజేశారు. అనంతరము సాయంత్రము కొలాటములు, చిటికలుభజనలు ,ప్రజలునుఎంతగానో అకట్టు కున్నాయి. మహిళలు మరియు అధిక సంఖ్యలోప్రజలు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం కోసమే దళిత తేజం



ధర్మసాగరంలో పర్యటిస్తున్న ఎంపీపీ

నర్సీపట్నం : దళితుల సంక్షేమం కోసమే దళిత తేజం కార్యక్రమం అని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. మంగళవారం దర్మసాగరం గ్రామంలో చంద్రన్న ముందడుగు, దళిత తేజం కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామంలోని దళిత వాడల్లో తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. దళితుల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, నాయకులు తాతాజీ, పార్టీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు, గ్రామస్థులు, దళితులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది



భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు లక్ష్మీపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది తాటితూరు గ్రామం లో మొక్క జొన్న పొలాలను పరిశీలించి సమగ్ర పోషక యాజమాన్య పద్దతులు ఎరువులు వాడకం కలుపు నివారణ గురించి భీమిలి మండల వ్యవసాయ శాఖ అధికారిణి సి.హెచ్.సంధ్యా రత్న ప్రభ రైతులకు వివరించారు రాయతీ పై వ్యవసాయ పరికిరాల సరఫరా కవుల రైతులకు ఋణాలు గురించి ఆమె వివరించారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏప వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute.No.235 /2017**

**BETWEEN:**

**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Narsipatnam Branch,Visakhapatnam ...Disputant**

**AND**

**Sri.L.Satyanarayana &Others ...Opponents**

**OP1:Lagudu Satyanarayana, S/o.Rammurthy, Hindu, Aged 43 years, R/o.D.No.7-72, Musidipalem(Village), Burugupalem (Mandal),Visakhapatnam(District)-531113.**

**OP2:Lalam Satyanarayana, S/o.Gowresu, Hindu, Aged 50 years, R/o.Dungavanipalem (Vill), Makavarapalem(Mandal), Visakhapatnam(District)-531114.**

**OP4:Kota Suri Babu, S/o.China Ramunaidu, Hindu, Aged 53 years, R/o.H.No.5-66/7, Garuvu Streeet, Ravikamatam, Kothakota, Visakhapatnam-531114.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this publication.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **08-03-2018** at **10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date :08-03-2018**

**Sri.A.VENKATESWARA RAO,**
**&Sri.P.RATNA KUMARI,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# గడ్కరీ అందుకే నన్ను పంపారు : అర్జున్‌రామ్




యానాం : దక్షిణాది రాష్ట్రాల జలవనరుల ప్రాంతీయ సదస్సు హైదరాబాద్‌లో ముగిసింది. జల వివాదాలకు స్వస్తి పలకడం, కోర్టుల వెలుపల పరిష్కారాలే లక్ష్యంగా సాగిన ఈ సదస్సుకు కేంద్ర జలవనరుల శాఖ సహాయమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ నేతృత్వం వహించారు. దక్షిణాది రాష్ట్రాల జలవివాదాల పరిష్కారానికి రోడ్‌మ్యాప్‌పై దీనిలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ.. రాష్ట్రాల మధ్య జల జగడాలు జాతీయ అభివృద్ధికి ఆటంకం జరుగుతుంది. జల వివాదాలకు చరమగీతం పలకాల్సి ఉంది. కోర్టులు, ట్రిబ్యునళ్ల వల్ల కాలయాపన, వృథా ఖర్చు జరుగుతోంది. ఏళ్ల తరబడి జాప్యం వల్ల సమస్య మరింత జఠిలమవుతుంది. సమస్య ఎంత త్వరగా పరిష్కారమైతే అంత త్వరగా అభివృద్ధి జరుగుతుంది. ఈ సమావేశంలో చేసే తీర్మానాలతో జల వివాదాల పరిష్కారం దిశగా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తాం. జల వివాదాల పరిష్కారం ప్రధాని ప్రాధాన్యతల్లో ఒకటి. క్షేత్రస్థాయిలో పరిస్థితుల అవగాహన, సమస్యల ముగింపునకు కార్యాచరణపై నితిన్ గడ్కరీ నన్ను ఇక్కడికి పంపారు. సంక్లిష్టమైన వ్యవహారాలను ఇంకా జటిలం చేయొద్దు అని సూచించారు.

**దీన్ని హైదరాబాద్ డిక్లరేషన్‌గా పిలవొచ్చు**

మార్చి, ఏప్రిల్‌లో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఒకే ట్రైబ్యునల్ బిల్లును ఆమోదిస్తాం. ఆరు వారాల్లో కావేరి మేనేజ్‌మెంట్ బోర్డు, కావేరి రెగ్యులేటరీ అథారటీని ఏర్పాటు చేస్తున్నాం రాష్ట్రాల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధుల కేటాయింపుల్ని పెంచుతాం. నాబార్డు వంటి సంస్థలు, వరల్డ్ బ్యాంకు నుంచి అవసరమైన నిధుల్ని మంజూరుచేయిస్తాం. దక్షిణాది రాష్ట్రాల జలవనరుల సమావేశాన్ని హైదరాబాద్ డిక్లరేషన్‌గా పిలవచ్చు అని మేఘ్వాల్ స్పష్టంచేశారు.

**కేంద్రం జోక్యం చేసుకోవాలి: హరీశ్**

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. జల వివాదాలకు జాతీయ స్థాయిలో ఒకే ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలి. ఒక్కో నది కోసం ఒక ట్రైబ్యునల్ పెట్టడం వల్ల కాలయాపన జరుగుతుంది. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 14 ఏళ్లుగా పనిచేస్తున్నా తుది తీర్పు ఇంకా రాలేదు. ఆర్డీఎస్ ఆధునీకరణ పనులకు ఆంధ్రప్రదేశ్ అవరోధాలు సృష్టిస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. ఏపీ, కర్ణాటక, తెలంగాణ మధ్య ఆర్డీఎస్‌పై జరిగిన త్రైపాక్షిక ఒప్పందం అమలు చేయాలి. రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టులేవీ నిర్మించడంలేదు. పాతవి, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులనే పూర్తి చేస్తున్నాం. కాళేశ్వరం పాత ప్రాజెక్టు అని కేంద్రమే ధ్రువీకరించింది. కాళేశ్వరం విషయంలో ఏపీ చేస్తున్న ఆరోపణలు నిరాధారం. పోలవరం వల్ల తెలంగాణలో ముఖ్యమైన ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. కేంద్రం జోక్యం చేసుకొని ముంపు నివారించాలి అని అన్నారు. అయితే, సమస్యలు పరిష్కరించలేకపోతున్నామనే హరీశ్‌రావు వ్యాఖ్యలతో కేంద్రం ఏకీభవించింది.

# బంద్ ప్రశాంతం




యానాం : పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పురపాలక, వాణిజ్య, ఇంటి, నీటి పన్నులకు నిరసనగా పుదుచ్చేరి వర్తక సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు యూనాం వర్తక సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం ఉదయం 6 గంటల నుండి వర్తక, వాణిజ్య దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేయగా, జరగవలసిన వారపుసంత కూడా జరగలేదు. దీంతో ఆ ప్రాంతమంతా బోసిపోవడంతో వర్తక వాణిజ్య లావాదేవీలు స్తంభించిపోయాయి. వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు మాదేటి సత్యభాస్కర్, అధ్యక్షుడు నల్లా వెంకన్న, కాపగంటి గోపాలకృష్ణ, వర్తక వాణిజ్య యాజమాన్యం అన్ని వీధులలో తిరిగి బంద్‌కు సహకరించాలని కోరడంతో బంద్ విజయవంతమయ్యింది. ఈ సందర్భంగా వ్యాపారులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి యానాం పురవీధులలో ర్యాలీ నిర్వహించి యానాం పరిపాలనాధికారి కార్యాలయానికి చేరుకుని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వర రావుకు వినతిపత్రం సమర్పించారు. ర్యాలీకి సహకరించిన ప్రతీ ఒక్కరికీ వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ నితిన్ గోహేల్ ఆదేశాల మేరకు సిఐ సత్యనారాయణ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎస్ఐలు కట్టా సుబ్బరాజు, బడుగు అల్ఫన్స్ రాజు, బడుగు కనకారావులు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.




# ఛార్టర్డ్ అకౌంట్స్ పరీక్షలో యానాం విద్యార్థి ప్రతిభ



యానాం : అఖిల భారత స్థాయిలో గత ఏడాది జరిగిన ఛార్టర్డ్ అకౌంట్స్ తుది పరీక్ష ప్రతిభ కనబరిచిన యానాం శివారు గోకులంకకు చెందిన యేగేసిన పల్లపు రాజు సంతోష్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నుంచి రూ. 12 వేల నగదు డీడీని బహుమతిగా అందుకున్నట్లు సంతోష్ తండ్రి యేగేసిన సూర్యనారాయణ రాజు తెలిపారు. చిన్న వయసు నుంచి చదువులో ముందంజలో ఉన్న సంతోష్ ఆసక్తి మేరకు సిఏ చదివించామని, దీనికి భూపతిరాజు, రాము రాజు, వేగేసిన భాస్కరరాజుల ప్రోత్సాహంతో ఈ విద్యలో రాణించాడని తెలిపారు. కార్పొరేట్ అండ్ అల్లాయిడ్ లా పేపర్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ఎస్ఎం దుగాడ మెమోరియల్ బహుమతిని యుసి మజ్దర్ బహుమతులకు ఎంపికైనట్లు తెలిపారు.

# దివ్యంగులకు పిజియోథెరపీ తప్పనిసరి

పెదపూడి:దివ్యంగులు తప్పనిసరిగా పిజియోథెరపీ మండల విద్యా శాఖ అధికారి వి సత్యనారాయణ అన్నారు మంగళవారం విద్యా కార్యాలయంలో నిర్వహించిన పిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యంగులు పిజియోథెరపీ చేయించుకుంటే ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉందన్నారు ప్రతీ మంగళవారం కార్యాలయంలో నిర్వహించే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భూసార పరీక్షల ద్వారా ఎరువులు వాడకం

పెదపూడి : రైతులు భూసార పరీక్షల ద్వారానే రసాయనిక ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్, సత్యనారాయణ అన్నారు మంగళవారం పెదపూడి మండలం గండ్రేడు గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం రైతు భూమిలో మట్టిని సేకరించి భూసార పరీక్షలు నిర్వహించామని అన్నారు మండలం మొత్తం 1475 భూసార పరీక్షలు నిర్వహించామని చెప్పారు వాటి ఫలితాల ఆధారంగానే రైతులు రసాయన ఎరువులు వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఈవో శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వామపక్షాల ఆధ్వర్యంలో చేపడుతున్న 'ఛలో గుంటూరు' జయప్రదం చేయండి..

**- కె.వి.పి.ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బన్న**

చోడవరం : దళితులపై జరుగుతున్న దాడులు, సాంఘిక బహిష్కరణలు, దళిత మహిళలపై జరుగుతున్న హత్యాచారాలకు నిరశనగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహిస్తున్న 'ఛలో గుంటూరు' జయప్రదం చేయవలసిందిగా కుల వివక్ష పోరాట సమితి (కె.వి.పి.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేసారు.

పేరు దళితులది, నిధులు పెత్తందార్లకు పోతున్నాయన్నారు. దళితుల అణచివేతకు వ్యతిరేఖంగా విశాల ఐక్యతను సాధించేందుకు, సామాజిక న్యాయానికై ఉద్యమించాలని తెలిపారు. ఇది దళిత సమస్య మాత్రమే కాదని, మానవ హక్కుల సమస్య, మానవతావాద సమస్య అని తెలియజేసారు. అంటరానితనం, కుల వివక్షను వ్యతిరేఖించే ప్రతీ ఒక్కరూ ఈ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేసారు. గుంటూరు జిల్లా పెదగొట్టిపాడులో దళితవాడపై పెత్తందార్లు విరుచుకుపడిన సంఘటనను వ్యతిరేఖిస్తూ, రాష్ట్రంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఉద్యమించేందుకు కమ్యూనిష్టు పార్టీ రాష్ట్ర నేతలతో, మేధావులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు.

జిల్లాలో చీడికాడ మండలం తురువోలు, కె.కోటపాడు మండలం సంతపాలెం, చోడవరం మండలం జన్నవరం, బుచ్చెయ్యపేట మండలం వడ్డాది తదితర గ్రామాల్లో దళితులపై జరిగిన దాడులపై అధికారులు, పాలకులు నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. స్వప్రయోజనాలు, రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్న దళిత వ్యతిరేఖులపై పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటరావు, ఎస్.సంతోషి తదితరులున్నారు.

# పంటకాల్వ మూసివేతపై ఆందోళన

తాళ్లరేవు : మండలంలోని సుంకరపాలెం బాబా నగర్ నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న పంట కాలువను గ్రావెల్‌తో పూడ్చివేయడాన్ని నిరసిస్తూ బాబా నగర్‌కు చెందిన దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. బాబానగర్ నుంచి జాతీయ రహదారి వరకు పంచాయితీ నిధులు రూ. 20 లక్షలతో రోడ్డు ఆధునికీరణ పనులు చేపడుతున్నారు. పాత రోడ్డు ఎంత వరకు ఉందో అంతవరకే నిర్మించాలని దళితులు కోరారు. రోడ్డును పంట కాలువలోకి విస్తరించి పంటకాలువను పూడ్చివేయడం వలన వ్యవసాయానికి సాగునీరు అందకుండా పోయిందని రైతులు, కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు  పంట పొలాలకు నష్టం కలిగించకుండా రోడ్డు విస్తరణ చేపట్టాలని లేనియెడల ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు.

# గ్రామాభివృద్దే టిడిపి లక్ష్యం



రావులపాలెం : రాష్ట్రం ఆర్థిక మాంద్యంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిలో భాగంగా వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కొత్తపేట నియెజక వర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం మండల పరిధి కేతరాజుపల్లి, ముమ్మిడివరప్పాడు గ్రామాల్లో ఎస్సీసెల్ అధ్యక్షులు గాథి క్రిష్టాఫర్ అధ్యక్షతన జరిగిన దళిత తేజం - తెలుగుదేశం కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా బండారు సత్యానందరావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోరం జయకుమార్‌లు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా దళితవాడలో ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని, అలాగే దళితుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతిపక్ష నేత కుడిపూడి శ్రీనివాస్, గుత్తుల పట్టాభి రామారావు,వెలగల శ్రీనివాస్ రెడ్డి, పల్లికొండ సుధీర్, నామాల నాగేశ్వరరావు, పోతుమూడి విజయలక్ష్మి, నల్లా సూర్య ప్రకాశరావు, బీర ఇస్సాకు, మాసబత్తుల ఆనందరావు,యం.గురవయ్య నాయుడు, ఆనే లక్ష్మి ముసలయ్య, పడాల బుల్లికొండా రెడ్డి,కేత శ్రీను, జక్కంపూడి వెంకటస్వామి, దోనెపూడి దుర్గా, తాడి లక్ష్మీదుర్గా, కె.వి. రామిరెడ్డి, గుత్తుల శ్రీనివాసరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సిహెచ్ రమేష్, వైవి, కొనాల వెంకట్రావు, రవిచంద్ర, మరియు దళిత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు




విశాఖపట్నం : రాష్ట్రంలో అర్హులైన అక్రిడిటేటెడ్ జర్నలిస్టులందరికీ త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్‌లు తెలియ జేశారు. మంగళవారం సీతమ్మధారలోని నార్లవెంకటేశ్వరరావు భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర సమాచార శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో చర్చించారని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని కార్యరూపంలో తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ త్రిబుల్ బెడ్‌రూమ్ గృహవసతి కల్పించాలని ఇప్పటికే ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోందని చెప్పారు. చాలీచాలని జీతాలతో కాలం గడుపుతున్న జర్నలిస్టు ఇళ్ల నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని భరించే స్థితిలో లేరని స్పష్టం చేశారు. సబ్సిడీ అనే జోలికి పోకుండా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరించాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలను తక్షణం ప్రకటించాలని కోరారు. ఈ అంశమై కసరత్తు ప్రారంభించిన క్యాబినెట్ సబ్ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, ఎ.సాంబశివరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.కాంతారావు, మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శేఖరమంత్రి కృష్ణారావు, నగరశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, సంయుక్త కార్యదర్శి ఎం.ఏ.ఎన్.పాత్రుడు, వై.రామకృష్ణ, ఎన్.రామకృష్ణ, కోశాధికారి బి.సీతారామమూర్తి, కార్యవర్గ సభ్యులు చింతా ప్రభాకరరావు, మురళీకృష్ణ, గొడబ రామారావు తదితరులు పాల్గొన్నారు. మూడు రోజు కూడా సభ్యత్వ నమోదు, గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమం జరిగింది.

### ఆదిత్య పీజి కళాశాలలో రాష్ట్రస్థాయి ఉత్సవం

# శిఖర్ 2018 పోస్టర్ విడుదల



కాకినాడ : స్థానిక ఆదిత్య పీజి కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగంలో నిర్వహించే శిఖర్ 2018 ఉత్సవం సందర్భంగా ఆదిత్య పీజి మరియు డిగ్రీ కళాశాలల సమన్వయకర్త బి.ఇ.వి.యల్. నాయుడు గారి అధ్వర్యంలో శిఖర్ 2018 పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ ఉత్సవంలో 350పైగా కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొంటారని నాయుడు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీజి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. శ్రీనివాసరావు గారు మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన డా॥ బి. సత్యసుబ్రహ్మణ్యం, యస్. శ్రీనివాసరావు, కె. బాలక్రిష్ణ, పి. బలరామ్, యస్. మనోజ్, పి.వి. పూర్ణకుమారి, జి. దేవి, గార్లు పాల్గొన్నారు.

# రైతులు సీజనల్ పంటలకు మొగ్గు చూపాలి



రావులపాలెం : మండలంలో రబీ సీజన్ అయిన వెంటనే అపరాల సాగుకు వ్యవసాయ శాఖ ప్రోత్సహిస్తుందని వ్యవసాయ శాఖాధికారిణి బి. మీన తెలిపారు. 100 శాతం రాయితీతో మినుములు, పెసలు చిరు సంచులు అందుబాటులో ఉన్నాయని, మినుములు పియు 31 రకం, పెసలు ఎమ్‌హెచ్ 421, ఐపిఎమ్ 02-04 రకాలు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ శాఖాధికారిని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు ముందస్తుగా నాట్లు వేయడం వల్ల వేసవి అపరాల సాగుకు అనువుగా ఉన్నందున మినుములు, పెసలు, పిల్లి పెసర్లు, జనుము, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉంచుతామన్నారు.

# ధాన్యం బకాయిలు తక్షణం చెల్లించాలి ...

**- ఆందోళనలో అన్నదాతలు**

చోడవరం : సహకార సంఘాలు, వెలుగు (డి.ఆర్.డి.ఏ) ద్వారా అన్నదాతల నుండి సేకరించిన 2017 ఖరీఫ్ సీజను ధాన్యం బకాయిలను ప్రభుత్వం తక్షణం చెల్లించాల్సిందిగా ఏ.పి.రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏ.పి.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యన్నంశెట్టి సీతారాం మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం బకాయిలు సుమారు రూ.6కోట్లు పైగా ఉన్నాయన్నారు. మద్దతు ధర చెల్లిస్తామంటూ ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోకుండా అడ్డుపడిన ప్రభుత్వం, చెల్లింపుల్లో జాప్యం కారణంగా పెట్టుబడుల కోసం రైతాంగం అప్పులపాలవుతున్నారని ఆరోపిస్తున్నారు. రుణ సౌకర్యం కల్పించకుండా, రుణ మాఫీలు వర్తించక అన్నదాతల పరిస్దితి ఆందోళనకరంగా మారిందన్నారు. జీఎస్టీ పన్ను పేరుతో ఎరువులు, పురుగు మందుల ధరలను పెంచుకువెళుతున్న ప్రభుత్వ పెద్దలకు రైతాంగానికి గిట్టుబాటు ధర చెల్లించే విషయంలో తగిన శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం తక్షణం ధాన్యం బకాయిలను చెల్లించాలని, లేనిచో అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. జిల్లా కార్యవర్గ సభ్యులు డి.వెంకన్న, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్‌షిప్ నమోదు మార్చి 20 తో ముగింపు

రావులపాలెం : జిల్లాలో పిఎంజెజెబివై చంద్రన్న భీమా పాలసీ దార్లు అసంఘటిత రంగ కార్మికుల పిల్లలు ప్రస్తుత విద్యా సంవత్సరం 2017-18లో 9, 10, ఇంటర్, ఐటిఐ చదువుచున్న అర్హులైన సుమారు 2 లక్షల 30 వేల మందికి సామాజిక భద్రతా స్కాలర్‌షిప్‌లు రూ.1200/- లు సొమ్ము పొందడానికి గడువు తేది మార్చి 20 తో ముగుస్తుందని ఎపిఓ జిలాని తెలిపారు.

అర్హులు అందరూ నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు.


# చిత్రభాను

## సౌత్ వాళ్ళ దృష్టి నడుముపైనే..

నడుము సుందరి ఇలియానా సంచలన వ్యాఖ్యలతో మరో మారు వార్తల్లో నిలిచింది. ఈ సారి ఇలియానా దక్షణాది చిత్ర సీమని టార్గెట్ చేసింది. సౌత్ లో సినిమాలు కేవలం హీరోయిన్ శరీరంపైనే ఆధార పడి ఉంటాయని అది ఎందుకో అర్థం కాదని ఇలియానా ఘాటు వ్యాఖ్యలు చేసింది. దేవదాసు సినిమా గురించి కూడా ఈ అమ్మడు సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం టాలీవడ్ లో హాట్ టాపిక్ గా మారింది. సౌత్ లో అవకాశాలు తగ్గక ఇలియానా బాలీవుడ్ కు వెళ్ళిన సంగతి తెలిసిందే. అక్కడ ఈ అమ్మడి ప్రభావం పెద్దగా కనిపించలేదు. ఇలియానాకు అవకాశాలు బాగా సన్నగిల్లిపోయాయి. ఇలియానా దేవదాసు చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. మొదటి చిత్రంతోనే అండ్ల ఆరబోతలో రెచ్చిపోయింది. ఆ చిత్రంలో ఇలియానా తడి అందాలకు కుర్ర కారు ఫిదా అయిపోయారు. పోకిరితో సంచలనం పోకిరి చిత్రంలో ఇలియానా చేసిన మాయ అంతా ఇంతా కాదు. అప్పట్లో చాలా రోజులు యువత ఇలియానా జపం చేసారు. ఇలియానాకు ఆ తరువాత ఊపిరితిరగకుండా అవకాశాలు క్యూ కట్టాయి. ఇలియానా నడుముతో చేసిన మాయ అది. ఇప్పటికి నడుము సుందరి అంటే యువతకు ఇలియానానే గుర్తుకు వస్తుంది. చాలా కాలం సాగిన ఇలియానా హవా పోకిరి చిత్రం తరువాత ఇలియానా చాలా కాలం పాటు తెలుగులో టాప్ హీరోయిన్ గా రాజ్యం ఏలింది. సౌత్ లో భారీ పారితోషంకం తీసుకుంటున్న భామగా అవతరించింది. బాలీవుడ్ బాట అవకాశాలు తగ్గిన తరువాత ఇలియానా బాలీవుడ్ కు వెళ్ళిపోయింది. కానీ అక్కడ ఇలియానా ప్రభావం పెద్దగా కనిపించలేదు. సోషల్ మీడియాలో సోషల్ మీడియాలో గ్లామర్ హొయలు అవకాశాలు బాగా తగ్గడంతో ఇలియానా సోషల్ మీడియాలో అందాల హొయలు తెరలేపింది. బికినీ ఫోటో షూట్ లతో రచ్చ చేసింది. అయినా కూడా ఇలియానాకు అవకాశాలు దక్కలేదు. సౌత్ పై సంచలన వ్యాఖ్యలు తాజాగా ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడిన ఇలియానా సౌత్ సినీ ఇండస్ట్రీపై సంచలన వ్యాఖ్యలు చేసింది. సౌత్ లో కేవలం హీరోయిన్ల శరీరం పై ఆధారపడి మాత్రమే సినిమాలు చేస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేయడం వివాదంగా మారింది.



## తెలుగు తెరపై మరో రూ. 150 కోట్ల భారీ ప్రాజెక్ట్ 'హిరణ్యాకశిప'



తెలుగు తెరపై మరో భారీ బడ్జెట్ ప్రాజుక్ట్ రూపొందబోతోంది. ఇప్పటి వరకు తెలుగులో వచ్చిన బిగ్ బడ్జెట్ మూవీ 'బాహుబలి'. రెండు పార్టులుగా వచ్చిన ఈచిత్రానికి రూ. 250 కోట్ల వరకు ఖర్చు పెట్టారు. తాజాగా చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న 'సైరా నరసింహారెడ్డి' చిత్రానికి రూ. 150 కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తున్నారు. త్వరలో రూ. 150 కోట్ల బడ్జెట్‌తో మరో మూవీ రాబోతోంది. ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ ఈ చిత్రాన్ని రకెక్కించబోతున్నారట. 'రుద్రమదేవి' లాంటి భారీ చారిత్రక చిత్రంతో గుణశేఖర్ తన సత్తాచాటకున్నారు. ఈ చిత్రం ఎన్నో ప్రశంసలు, అవార్డులు అందుకుంది. త్వరలో గుణశేఖర్ 'హిరణ్యకశిప' అనే పౌరాణిక చిత్రాన్ని తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. పౌరాణిక చిత్రం అంటే భారీ సెట్టింగులు, గ్రాఫిక్స్ అవసరం ఉంటుంది. ఇందుకోసం అయ్యే ఖర్చు కూడా ఎక్కువే. తెరపై ఇది గ్రాండియర్‌గా సినిమాను ప్రజెంట్ చేయాలంటే రూ. 150 కోట్ల అవసరం అని భావించే అన్ని సెట్ చేసుకుని రంగంలోకి దిగాడు గుణశేఖర్. 'భక్త ప్రహ్లాద' కథ ఆధారంగా సినిమా తెరకెక్కుతుందని, అయితే ఇది హిరణ్యకశిపుడి కోణంలో కొనసాగుతుందని సమాచారం. బాహుబలిలో భల్లాలదేవ పాత్ర పోషించిన రానా ఈ చిత్రంలో హిరణ్యకశిపుడుగా నటించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనున్నట్టు తెలుస్తోంది. దాదాపు 150 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందనుందని సమాచారం. ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, గుణ టీమ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. రూ. 150 కోట్ల బడ్జెట్ భరించడం అంటే కేవలం టాలీవుడ్ వల్ల కాదు. అందుకే ఈచిత్రాన్ని హిందీ, తమిళంలో కూడా తెరకెక్కించి.... జాతీయ స్థాయి ప్రాజెక్టుగా విడుదల చేయబోతున్నారని తెలుస్తోంది.

## ప్రియాకు బూతు కామెంట్లతో టార్చర్!



'ప్రేమికుల రోజు' సందర్శంగా విడుదలైన 'ఓరు అడార్ లవ్' చిత్రంలోని ఓ పాటతో మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ ఇంటర్నెట్ సంచలనం అయిన సంగతి తెలిసిందే. ఆమె అందం, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ చూసి చాలా మంది ఫిదా అయ్యారు. అప్పటి వరకు ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల్లో కూడా లేని ఆమె ఫాలోవర్స్.... ఇపుడు 4 మిలియన్ రీచ్ అయ్యారు. ఈ ఇంటర్నెట్ సంచలనానికి ఇపుడు కొత్త చిక్కులు మొదలయ్యాయి. సినిమా సెలబ్రిటీలకు అభిమానులు ఉన్నట్లే వారిని అసభ్య కామెంట్లతో టార్చర్ పెట్టే సైకోలు కూడా ఉంటారు. గతంలో ఇలాంటి సైకోల వల్గర్ కామెంట్ల వల్ల టార్చర్ అనుభవించిన తారలు అనేకం. తాజాగా ఈ పరిస్థితి ప్రియా ప్రకాష్ వారియర్‌కు కూడా ఎదురైంది. బూతులు, వల్గర్ కామెంట్స్ ఇటీవల ప్రియా వారియర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఫోటో పోస్టు చేయగా దానికి కొందరు యువకులు బూతు పదజాలం ఉపయోగిస్తూ అసభ్యకామెంట్స్ చేశారు. దీంతో ఆమె సన్నిహితులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. పోలీసు దర్యాప్తు సైబర్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ప్రియా వారియర్ మీద వల్గర్ కామెంట్స్ చేసి సంఘటపై దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక మీడియాలో వార్తలు వచ్చాయి. సుప్రీం కోర్టు వ్యవహారం కాగా... తనపై నమోదైన ఓ కేసుకు సంబంధించి ప్రియా వారియర్ సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ప్రియ పిటిషన్‌ను సుప్రీంకోర్టు స్వీకరించింది. దీనిపై బుధవారం వాదనలు వింటామని కోర్టు తెలిపింది.

## నేడు గర్నికం బాలచెంచమ్మ తల్లి తీర్థం

రావికమతం : గర్నికం శ్రీబాలచెంచమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఈ నెల 21న బుధవారం నిర్వహిస్తున్నారు. ఇందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. బాలచెంచమ్మతల్లిని ఆ ఊరి ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఏటా జాతర ఘనంగా నిర్వహిస్తారు.

ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి అంబలం పూజ నిర్వహించారు.

ఉదయం గ్రామంలో పసిడి కలశాలను ఊరేగించారు. రావికమతం నుంచి గర్నికం వరకూ భారీ విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు.

## కీరవాణి మెడకు జీఎస్టీ ఉచ్చు..

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ రూపొందించిన గాడ్ సెక్స్ అండ్ ట్రూత్ (జీఎస్టీ) వెబ్ డాక్యుమెంటరీ వివాదంలో ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి ఇరుక్కుపోయాడు. భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా జీఎస్టీని వర్మ రూపొందించారనే ఆరోపణలపై వర్మకు నోటీసులు జారీ చేసి విచారించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో జీఎస్టీకి సంగీతం వహించిన కీరవాణికి కూడా నోటీసులు జారీ చేయడం ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది. బాహుబలి లాంటి ప్రతిష్టాత్మకం చిత్రానికి సంగీతం అందించిన కీరవాణి వర్మ జీఎస్టీకి కూడా మ్యూజిక్ అందించాడు. జీఎస్టీకి సంగీతం అందించడంపై కీరవాణిపై కొందరు ఆశ్చర్యాన్ని కూడా వ్యక్తం చేశారు. అయితే జీఎస్టీ విడుదలకు ముందు, ఆ తర్వాత ఈ వెబ్ డాక్యుమెంటరీ అనేక వివాదాల్లో కూరుకుపోయింది. వర్మ విచారణ నేపథ్యంలో జీఎస్టీ వెబ్ డాక్యుమెంటరీ భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా సినిమా రూపొందించారనే ఫిర్యాదులు పోలీసులకు అందాయి. అంతేకాకుండా, పలు చానెల్స్ చర్చా కార్యక్రమం సందర్భంగా తమపై అభ్యంతర వ్యాఖ్యలుచేసి దూషించాడని సామాజిక కార్యకర్త దేవీ, మణి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో దర్శకుడు రాంగోపాల్ వర్మను సీసీఎస్ పోలీసులు ఇటీవల విచారించారు. కీరవాణి మెడకు జీఎస్టీ వర్మ వివాదం ఓ వైపు కొనసాగుతుండగానే జీఎస్టీ వ్యవహారం సంగీత దర్శకుడు కీరవాణి మెడకు చుట్టుకొన్నది. ఇప్పటికే వర్మను విచారించిన పోలీసులు కీరవాణి విచారించి అనేక ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు సీసీఎస్ సిద్ధమవుతున్నది.

## ఎమ్మెల్యే అనిత అనుచితవ్యాఖ్యాలు మానుకోలి

### బిజెపి పట్టణ అధ్యక్షులు కోలపర్తి



అనకాపల్లి : పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌పై విమర్శలు మానుకోవాలని పట్టణ బిజెపి అధ్యక్షులు కోలపర్తి శ్రీనివాసారావు అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఓనామాలు కూడా దిద్దని ఆమె రాజకీయ కురువృద్ధుడు అయిన మాధవరావును విమర్శించే హక్కులేదని అన్నారు. మాధవ్ బిజెపి ప్రభుత్వంపై టిడిపి దాడిని సున్నితంగా ఖండిస్తూ కేంద్రం, మన రాష్ట్రానికి చెయ్యవలసిందంతా చేస్తూనే ఉంది అని మాత్రమే మాధవ్ అన్నారు. అంతమాత్రానికే టిడీపీ మద్దతుతో గెలిచిన మాధవ్ రాజీనామా చేసి తిరిగి గెలవాలని వ్యాఖ్యాలు చేయడం తగదని అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రదాని మోదీ, జనసేన అదినేత పవన్‌కళ్యాణ్‌ల మద్దతు లేకుంటే టీడీపీ అధికారంలోకి వచ్చిందేనా? గతం మరిచిపోతే ఎలా? ఇక కేంద్రం తగినన్ని నిధులు ఇవ్వడం లేదంటున్నారు. ఇచ్చిన నిధులకు లెక్కలపత్రాలు లేవు? అని మేం అడుగుతున్నాం. యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ సమర్పించకుండా ఎక్కడైనా తదుపరి నిధులు ఇస్తారా? ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నదే మీరే. ఇప్పుడు ప్రత్యేక హోదా పాటపడాతున్నదే మీరే ప్రతి పక్షాలకు బయపడి మిత్ర పక్షానికి దూరమైతే భవిష్యత్‌లో నష్ట పోయేది. మీరే! ఇకనైనా ఎమ్మెల్యే అనిత అనుచితవ్యాఖ్యాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగుపాం నాగేశ్వరరావు కర్రి రామకృష్ణ, కోరిబిల్లి సోమునాయుడు ఉడా రమేష్, పాలమరశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చేతబడి నెపంతో ఇద్దరిని హత్యచేసిన వ్యక్తికి జీవిత ఖైదు

కొయ్యూరు : బూదరాళ్ల పంచాయతీ చీడిపల్లి గ్రామానికి చెందిన పప్పుల నాగేశ్వరరావు(40) అదే గ్రామానికి చెదిన కిముడు బోజన్న, కొండబాబులు ఇద్దరు రాత్రి పూట వచ్చి చెడుపు చేస్తున్నారంటూ వారితో గొడవలు పడుతూ ఉండేవాడు. పదేపదే వచ్చి చేతబడి చేస్తున్నారని కిముడు బజ్జన్న భార్య పద్మను, మనుమరాలు చెల్లమ్మను 2012 సంవత్సరంలో వీరి ఇద్దరిని హతమార్చాడు. క్రైమ్ నెంబరు 12-12 సెక్షన్ 302, 307 ఐపిసి సెక్షన్ ప్రకారం ముద్దాయి నాగేశ్వరరావుకు జీవిత ఖైదు, రూ.500 జరిమానా కోర్టు తీర్పు ఇచ్చిందని మంప ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

## ఎంపి కొత్తపల్లి గీత విస్తృత పర్యటన

కొయ్యూరు : మండలంలోని దొడ్డవరం నుంచి మారుమూల గ్రామాల జలభద్రం, సాకులపాలెం, కుంకుడుపల్లితో సహా 5 గ్రామాలకు 17కిలో మీటర్లుకు పిఎంఇ నిధులతో రహదారి పనులను ఎంపి కొత్తపల్లి గీత ప్రారంభించారు. ముందుగా కాకరపాడు బస్‌షెల్టర్ ప్రారంభించి అనంతరం దొడ్డవరం నుంచి ముకుడుపల్లి గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన్యం అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొని వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఎంపిపి సత్యనారాయణ, జెఇలు విశ్వతేజ, బసవేశ్వరరావు, తహసీల్దార్, ఎంపిడిఒతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ నేతృత్వంలో కొయ్యూరు, మంప పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## నేడు బల్జిపాలెంలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ

రోలుగుంట : ఈ నెల 21న మండలంలోని బల్జిపాలెం గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు ఆ పార్టీ స్థానిక నాయకులు తెలిపారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కరణం ధర్మశ్రీ కార్యక్రమానికి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, మండలంలోని పార్టీ శ్రేణులు, అభిమానపులు అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయాలని కోరారు.

## అమ్మకాలు పెరిగినప్పుడే లాభాలు

### చింతపల్లి జిసిసిడిఎం పార్వతమ్మ

కొయ్యూరు : రోజూ డిపోలను తెరవడం వల్ల అమ్మకాలు పెరుగుతాయని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చని చింతపల్లి జిసిసి డిఎం పార్వతమ్మ అన్నారు. ఈ సందర్భంగా కొయ్యూరు విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ మేరకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. అధికంగా కొనుగోలుదారులు ఆసక్తి చూపించే వస్తువులను తమకు తెలియజేస్తే వాటిని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కొనుగోళ్లు పెంచడానికి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఐదు కిలోల గ్యాస్ బందలు ఖాళీ అయితే వినియోగదారులు వాటి సంబంధిత డిపోల సేల్స్‌మన్లకు అందజేయాలన్నారు. తిరిగి గ్యాస్ నింపిన సిలిండర్‌ను రూ.292కు విక్రయిస్తారని తెలిపారు.

## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

కొయ్యూరు : మండలంలోని డి.మల్లవరం గ్రామానికి చెందిన పల్లి చిట్టెమ్మ(21) అదృశ్యమైంది. ఈ విషయమై తండ్రి పండ్రా నూకరాజు కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే గొలుగొండ మండలం కరక గ్రామానికి చెందన పండ్రా నూకరాజు కుమార్తె చిట్టెమ్మను కొయ్యూరు మండలం డి.మల్లవరం గ్రామానికి చెందిన పల్లి పెదదేముడుతో రెండేళ్ల క్రితం వివాహమైంది. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెల్లిన చిట్టెమ్మ, ఇప్పటి వరకు తిరిగి రాలేదు. భర్త దేముడు, తండ్రి నూకరాజు మూడు రోజులుగా బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లేదు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. అమ్మాయి ఆచూకీ ఎవరైనా గుర్తిస్తే 9440904218, 9440904241, 9440904217 నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## విత్తనోత్పత్తిపై అవగాహన

రోలుగుంట : గ్రామీణ విత్తనోత్పత్తి పథకం గురించి రైతులకు అవగాహన సదస్సు రోలుగుంటలో మంగళవారం నిర్వహించారు. విత్తనశుద్ధి, కేజిల ఏరివేత, కలుపు యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, పంట కోసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తన ధృవీకరణకు అనుసరించాల్సిన నియమాలను అనకాపల్లి రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి, నాణ్యమైన విత్తనమే అధిక దిగుబడికి దోహదంచేస్తుందన్నారు. రైతు తమ గ్రామాల్లోనే ఈ విత్తనోత్పత్తి పథకం ద్వారా నాణ్యమైన మంచి విత్తనాన్ని ఉత్పత్తి చేసి వారు వారి తోటి రైతులకు సకాలంలో సరఫరా చేసి అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. అనంతరంమినుము ఆదర్శ రైతు పి.బాలరాజు మినుము ప్రదర్శన క్షేత్రంలో పర్యటించి తగు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీహరి, చిరంజీవి, బహుళ విస్తరణాధికారులు ఎం.శ్రావణి, ఎం.కళ్యాణి పాల్గొన్నారు.

# కుల్దీప్, చాహల్, హర్మన్‌ప్రీత్‌లకు ఈఎస్‌పీఎన్ అవార్డులు



న్యూఢిల్లీ: ఈఎస్‌పీఎన్-క్రిక్ ఇన్ఫో ప్రకటించిన మొత్తం పది వార్షిక అవార్డుల్లో మూడింటిని భారత క్రికెటర్లు దక్కించుకున్నారు. గత ప్రపంచకప్ సందర్భంగా ఆస్ట్రేలియాపై తన కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ (171నాటౌట్) ఆడిన మహిళల టీ20 కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఉమెన్స్ బ్యాటింగ్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైంది. ఇక పురుషుల విభాగంలో స్పిన్ ద్వయం కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్‌ను అవార్డులు వరించాయి. గతేడాది బెంగళూరులో మూడో టీ20 సందర్భంగా 25 పరుగులకే 6 వికెట్లు పడగొట్టినందుకుగాను చాహల్ టీ20 బౌలింగ్ ఫెర్ఫార్మెన్స్ ఆఫ్ ది ఇయర్ అవార ్డ గెలుచుకున్నాడు.

ఇక ధర్మశాలలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌తో అరంగేట్రం చేసిన కుల్దీప్ యాదవ్ ఏడాదిలో మూడు ఫార్మాట్లలో 43 వికెట్లు పడగొట్టి డెబ్యూటెంట్ (నూతన ఆటగాడు) ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు. మిగతా అవార్డులలో ఇంగ్లండ్‌కు రెండు, ఆస్ట్రేలియాకు రెండు, పాకిస్థాన్‌కు రెండు, వెస్టిండ్‌సకు ఓ అవార్డు దక్కాయి.

మహీంద్రా ఆటోమోటివ్‌లో

## మైక్యూర్ ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నంః పరదేశిపాలెంలో ఉన్న మహీంద్రా ఆటోమోటివ్ వర్క్ షాప్‌లో మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని బ్రాంచ్ మేనేజర్ పి.ఎస్.ఆర్ ప్రసాద్, సర్వీస్ మేనేజర్ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మరియు వైద్య బృందం 120 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికీ ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో హ్యూమన్ రిసోర్స్ డిప్యూటీ మేనేజర్ వి.వి. వినయ సుధాకర్, కస్టమర్ రిలేషన్ మేనేజర్ సురేష్ మరియు మహీంద్రా సిబ్బంది, వర్క్ షాప్‌నకు వచ్చినటువంటి ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. మైక్యూర్ వైద్య బృందం మహీంద్రా వర్క్ షాప్ ప్రముఖులకు మరియు సిబ్బందికి షుగర్, బీపీ, పొడవు మరియు బరువు పరీక్షలు నిర్వహించారు. మెరుగైన ఆరోగ్య విషయంలో సలహాలు, సూచనలు అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మైక్యూర్ వారికి మహీంద్రా ఆటోమోటివ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. మైక్యూర్ హాస్పిటల్ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడాన్ని అభినందించారు.

## ఇరాన్ దౌత్య అధికారుల బృందం గీతం సందర్శన



సాగర్ నగర్ : ఇరాన్ దౌత్య కార్యాలయం (ఎంబసీ ఆఫ్ ది ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్) అధికారుల బృందం మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది.ఇరాన్ దౌత్య కార్యాలయల రీసెర్చి కౌన్సిలర్ ప్రొఫెసర్ ఎస్. మహమ్మర్ రెజా ఖలీలి నేతృత్వంలో సయ్యద్ మహమ్మద్ హది తొరాబి, జావెదాన్ తదితరులు గీతం విశ్వవిద్యాలయం లోని సైన్స్, ఇంజనీరింగ్, పరిశోధనా కేంద్రాలను, సూపర్ కంప్యూటర్ ఏర్పాటయిన సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సోల్యూషన్స్‌ను, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చిని పరిశీలించి పరిశోధకులతో సంభాషించారు.ఆనంతరం గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్ రావు, ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు,ఆతర్జాతీయ వ్యవహరాల విభాగం డైరక్టర్ కె.పి.కిషన్‌లతో ఇరాన్ దౌత్య అధికారులు సమావేశం అయ్యారు.భారత దేశంలో ఉన్నత విద్యాభ్యాసానికి ఇరాన్ నుంచి ఏటా నాలుగు వేల మంది విద్యార్థులు వస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ లో గీతం వంటి అత్యున్నత ప్రమాణాలు గల విద్యాసంస్థ తమను ఎంతో ఆకర్షించిందని పేర్కొన్నారు. నానో టెక్నాలజీ తో పాటు మెకానికల్ ఇంజనీరింగ్ లో జరుగుతున్న పరిశోధనలు తమను ఆకర్షించాయన్నారు.

# సఫారీలకు చావోరేవో

సెంచూరియన్‌లో దక్షిణాఫ్రికాతో రెండో టీ-20 నేడు



సెంచూరియన్: దక్షిణాఫ్రికా గడ్డపై వరుస విజయాలతో దూసుకుపోతున్న కోహ్లీసేన మరో సిరీస్‌పై కన్నేసింది. టెస్టు సిరీస్‌లో 1-2తో ఓటమికి ప్రతీకారంగా ఇప్పటికే 5-1 తేడాతో వన్డే సిరీస్‌ను చేజిక్కించుకున్న భారత్ సఫారీలపై ఏ మాత్రం కనికరం చూపించడం లేదు. బ్యాటింగ్‌లో ధావన్, బౌలింగ్‌లో భువనేశ్వర్ కుమార్ చెలరేగడంతో తొలి టీ20లో 28 పరుగుల తేడాతో గెలుపొందిన విరాట్ సేన బుధవారం సెంచూరియన్‌లో జరిగే రెండో టీ20లో విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. దాంతో పాటు దక్షిణాఫ్రికా గడ్డపై వన్డే, టీ20 సిరీస్‌లు గెలిచిన జట్టుగా చరిత్ర లిఖించాలని పట్టుదలతో ఉంది.

ప్రస్తుత టీ20 సిరీస్‌ను 3-0తో కోహ్లీసేన కైవసం చేసుకుంటే ర్యాంకింగ్ పరంగా భారత్ రెండో స్థానానికి చేరుకుంటుంది. అయితే బుధవారమే జరిగే ముక్కోణపు సిరీస్ ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఆస్ట్రేలియా ఓడిస్తే మాత్రం ఎప్పటిలాగే మూడో స్థానంలో ఉంటుంది.

# మళ్లీ నగదు కొరత

రూ.రెండు వేల నోట్లు లేవు.. ఏటీఎంలు వెలవెల

బ్యాంకుల్లో తగ్గుతున్న జమలు

హైదరాబాద్: పెద్దనోట్ల రద్దు నేపథ్యంలో చలామణిలోకి వచ్చిన రూ.రెండు వేల విలువైన నోట్లు రోజువారీ లావాదేవీల్లో భాగంగా బ్యాంకులకు దొరకడం గగనంగా మారింది. మూడు నెలలుగా ఈ నోట్లను జమచేసేవారి సంఖ్య సగానికి తగ్గిపోయింది. మరోవైపు బ్యాంకుల్లో మళ్లీ నగదు కొరత కనిపిస్తోంది. ఒక్క రోజు బ్యాంకులకు సెలవు వస్తే చాలు... ఏటీఎంలు పనిచేయడం మానేస్తున్నాయి. బ్యాంకుల్లో నగదు నిల్వలపై నిఘా పెరిగిన తరువాత, ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లు వచ్చాక బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణలు పెరుగుతున్నాయి. ఎక్కువ మంది స్థిరాస్థి వ్యాపారాల్లో పెట్టుబడిగా పెడుతున్నారు. రూ.2 వేల విలువైన నోట్లు బ్యాంకు లకు రావడం లేదని, స్థిరాస్థి వ్యాపారంలోనే ఎక్కువగా ఉంటున్నాయని ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి కుమార్ తెలిపారు. ఇటీవల కొన్ని జాతీయ బ్యాంకుల లావాదేవీలు పరిశీలించినపుడు రోజువారీ వచ్చే డిపాజిట్లలో గతంలో రూ.10 లక్షల వరకు రూ.2 వేల విలువైన నోట్లుండేవి. ఇప్పుడు ఆ మొత్తం రూ.4-5 లక్షలకు పడిపోయినట్లు సమాచారం. బ్యాంకుల రోజువారీ కార్యకలాపాలకూ నగదు కొరత ఉంటోంది. కొన్ని బ్యాంకుల శాఖలో రోజువారీ ఉపసంహరణలు రూ.లక్షకు మించి ఇవ్వడం లేదు.


బుద్ధం శరణం గచ్ఛామి.. సంఘం శరణం గచ్ఛామి.. దానం శరణం గచ్ఛామి..

అమృతమూర్తికి అశృనివాళి



కీ॥శే॥ కందికట్ల గౌతమ్

జననం : 14-04-1955 మరణం : 13-02-2018

సంతాప సభ : పెద్దకర్మ

తేది 21-02-2018 బుధవారం 10 గం. నుండి

అశోక్‌నగర్, కంచరపాలెం

తమ్ముడూ! ప్రతి నిత్యం అనురాగంతో
కలిసిన ప్రతిసారి అన్నా అనే నీ పిలుపుతో
మా అందరి హృదయాలను గెలుచుకునేవాడివి,
మంచితనానికి మారుపేరుగా ఉండేవాడివి.
నీ నవ్వులు మా అందరికీ దూరమైనందుకు మేమేంతగానో చింతిస్తున్నాము.
నీ నవ్వులు మా మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.
మా అందరి హృదయాలలో నీవు చిరంజీవివే..
బాధాతప్త హృదయాలతో.. అశృనయనాలతో..

మీ అన్నయ్య ...

బొగ్గు శ్రీను మిత్రమండలి

బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు)
(వైకాపా అధ్యక్షుడు, 37వ వార్డు)
పిళ్లా వెంకటేశ్వర రావు
(పి.వి.ఆర్ గ్రూప్స్ అధినేత)
సనపల చినబాబు
కార్తీక్ (కుట్టా)
(41వ వార్డు టీడీపీ యువ నాయకుడు)
నల్లా కిరణ్ కుమార్
సిద్ధూ, సురేష్, జాక్సన్
చిన్న, మర్రిపాలెం
బాబ్జీ, ఫ్రూట్స్ మర్చంట్
ఆయిల్ రమణ, బి. శంకర్
కాండ్రేగుల శివ అప్పారావు
ఎస్. నాగేశ్వరరావు (బాబు)
పండా శ్రీను (పిఏ టు బొగ్గు శ్రీను)
ఈతలపాక సుజాత
రాజు (104 ఏరియా), డాన్ ప్రసాద్
పుక్కళ్ళ ప్రసాద్, సందీప్
గండిబోయిన నూకరాజు
వేగి వెంకటేష్, జి. కనకరాజు
ఈ. బాలరాజు, సిహెచ్. జగన్నాథం
శకుంతలమ్మ, డి. దుర్గ
కోసూరు వినయ్
దాసరి శ్రీనివాసరావు, దీనబంధు
విజయవాడ శ్రీను
ఇందిరానగర్ రాము, భాయ్ భూలోక
జట్టి నారాయణ, రాహుల్
ఎస్.వి. రమణ
పసుపులేటి బ్రదర్స్
పూనకాల గణేష్

మరియు కుటుంబ సభ్యులు


VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను సంపాదకీయం

## దృఢత్వమైన స్నేహం

భారత్, ఇరాన్ మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా, పరస్పర అవసరాలూ ఉన్నాయి. ప్రపంచంలోని చమురు నిలువల్లో ఇరాన్‌ది మూడవ స్థానం. సహజవాయువు నిలువల్లో రెండవ స్థానంలో ఉన్నది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఈ శిలాజ ఇంధనాలను అమ్ముకోవడం ఇరాన్‌కు కష్టంగా ఉన్నది. మరోవైపు భారత్ ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక, ఇంధన అవసరాలు భారీగా ఉన్నాయి. అయితే రెండు దేశాల మధ్య సంబంధాలను వాణిజ్యావసరాలకే పరిమితం చేయకూడదు. ఈ మైత్రి అంతకు మించిన విస్తృతి గలది. భారత ఇరాన్ స్నేహ బంధం ఎన్ని అవరోధాలు తలెత్తినా కాలపరీక్షకు తట్టుకొని నిలుస్తుందని రౌహానీ పర్యటన ద్వారా మరోసారి స్పష్టమైంది. 2016లో ప్రధాని మోదీ చేపట్టిన ఇరాన్ పర్యటనకు కొనసాగింపుగా రౌహానీ సందర్శన రెండు దేశాల అనుబంధాన్ని మరింత దృఢపరిచింది. రౌహానీ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య తొమ్మిది ఒప్పందాలు కుదిరాయి. ఇరాన్‌లోని చబహార్ రేవును భారత్ అభివృద్ధి చేయడంపై ముందడుగు పడ్డది. సుంకాల రద్దు, నేరస్థుల అప్పగింత, వ్యవసాయరంగంలో సహకారం మొదలైన అంశాలపై ఒప్పందాలు కుదరడంతోపాటు, భిన్నరంగాలలో సంబంధాలను పటిష్ఠం చేసుకోవాలని రెండు దేశాలు నిశ్చయించాయి. భగభగలాడుతున్న పశ్చిమాసియా యుద్ధ క్షేత్రాలను చూసినప్పుడు, ఈ రెండు దేశాలు భిన్న విదేశాంగ విధానాలను కలిగి ఉండి కూడా చేతులు కలుపడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సిరియా కేంద్రంగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ప్రజ్వరిల్ల వచ్చుననే కథనాలు పశ్చిమ దేశాల పత్రికల్లో వస్తున్నాయి. ఇప్పటికే పలు చోట్ల ఇరాన్, సౌదీ అరేబియా ఘర్షణ పడుతున్నాయి. ఇరాన్‌ను దెబ్బతీయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. అయినప్పటికీ రౌహానీ పర్యటన విజయవంతం కావడం విశేషం. ప్రధాని మోదీ 2016లో సౌదీ అరేబియా పర్యటించి ఆ దేశంతో మైత్రిని పటిష్ఠం చేసిన ప్రధాని మోదీ ఇటీవలే ఇజ్రాయెల్‌ను సందర్శించారు. ఈ రెండు దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే, వీరికి బద్ధ శత్రువైన ఇరాన్ నేతకు ఆహ్వానం పలుకడం దౌత్య రంగంలో భారత్ పాటిస్తున్న సమతూకానికి నిదర్శనం. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎప్పుడూ ఒకే తీరుగ లేవు. ఒకదశలో అమెరికా ఒత్తిడి మూలంగా భారత్ ఒక దశలో ఐక్యరాజ్యసమితిలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు కూడా వేయవలసి వచ్చింది. అయినప్పటికీ ఈ అనుబంధం అనేక ఎత్తుపల్లాలను చవిచూసి కూడా కాలపరీక్షకు నెగ్గి దృఢంగా నిలువడమే విశేషం. భారత్, ఇరాన్ మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా, పరస్పర అవసరాలూ ఉన్నాయి. ప్రపంచంలోని చమురు నిలువల్లో ఇరాన్‌ది మూడవ స్థానం. సహజవాయువు నిలువల్లో రెండవ స్థానంలో ఉన్నది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఈ శిలాజ ఇంధనాలను అమ్ముకోవడం ఇరాన్‌కు కష్టంగా ఉన్నది. మరోవైపు భారత్ ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక, ఇంధన అవసరాలు భారీగా ఉన్నాయి. అయితే రెండు దేశాల మధ్య సంబంధాలను వాణిజ్యావసరాలకే పరిమితం చేయకూడదు. ఈ మైత్రి అంతకు మించిన విస్తృతి గలది. భౌగోళిక రాజకీ య ప్రాధాన్యం గలది. పాకిస్థాన్ మీదుగా అరేబి యా సముద్రంలో అంచును తాకుతున్నది. వన్ బెల్ట్ వన్ రోడ్ పేర చైనా పట్టు మరింత బిగుస్తున్నది. దీంతో భారత్‌కు మధ్య అఫ్ఘానిస్థాన్ మీదుగా మధ్య ఆసియాతో, రష్యాతో, యూరప్‌తో వాణిజ్య సంబంధాలు సాగించడానికి అవరోధాలు ఏర్పడుతున్నాయి. ఈ చైనా అడ్డుగోడను దాటి పోవడానికి ఇరాన్ అనువైన ద్వారంగా భారత్ భావిస్తున్నది. అయితే అమెరికా- ఇజ్రాయెల్ కూటమితో పెరుగుతున్న చెలిమి మూలంగా ఇరాన్‌తో స్నేహం ఎట్లా ఉంటుందో అనే అనుమానాలు ఉండేవి. కానీ ఈ అనివార్యతను గుర్తించిన అమెరికా ఇరాన్‌తో భారత్ సంబంధాలకు అడ్డుపడబోమని ప్రకటించింది. భారత్ చబహార్ రేవును అభివృద్ధి చేయడం ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను ఉల్లంఘించడం కాదని అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిలర్‌సన్ గత ఏడాది అక్టోబర్‌లో మన దేశం సందర్శించిన సందర్భంగా స్పష్టం చేశారు. దీంతో భారత ఇరాన్ సంబంధాలపై నీలినీడలు తొలగిపోయాయి. భారత్‌కు ఇరాన్‌తో చారిత్రక అనుబంధం ఉన్నది. రాజకీయ సంబంధాలకు మించిన సామాజిక, సాంస్కృతిక బంధాలు పెనవేసుకుపోయి ఉన్నాయి. వేష భాషల్లో కానీ, ఆహార విహారాదుల్లో కానీ, భారత జీవనంలో పర్షియా ప్రభావం గుర్తించలేనంతగా మిళితమైంది. భారతీయ భాషల్లో పార్శీ పదాలు కలిసిపోయినట్టే ఆహార పదార్థాలు మన సొంతమైపోయాయి. బిర్యానీ, సమోసా, జిలేబీ వంటి ఆహార పదార్థాలు మనవి కాదంటే నమ్మడం కష్టం.

## బ్రాండిక్స్‌లో మహిళా ఉద్యోగినులకు రక్షణ లేదు

**- అత్యాచారానికి, లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి**

**- ఎఐటియుసి జాతీయ సమితి సభ్యుడు బి.వెంకటరావు ధ్వజం**




అచ్యుతాపురం: బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు సరైన రక్షణ లేక లైంగిక వేదింపులకు, అత్యాచారాలకు గురౌతున్నారని ఎఐటి యుసి జాతీయ సమితి సభ్యుడు బి.వెంకటరావు ద్వజమెత్తారు. బ్రాండిక్స్‌లో గల షోర్ టు షోర్ కంపెనీలో పనిచేస్తున్న సీనియర్ ఎక్జిక్యూటీవ్ అనితా మెహ్రాపై లైంగిక వేదింపులు, అత్యాచారానికి నిరసనగా మంగళవారం అచ్యుతాపురం నాలుగురోడ్ల కూడలిలో ఎఐటియుసి, ఎపి మహిళా సమైఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ), దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వెంకటరావు మాట్లాడుతూ మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం పని చేసే ప్రదేశంలో లైంగిక నేరాలు జరిగితే యాజమాన్యమే బాద్యత వహించి పోలీసులకు ఫిర్యాదు చేయవలసి ఉంది. దానికి బిన్నంగా బ్రాండిక్స్ యాజమాన్యమే దోషులకు ఒత్తాసు పలికి కేసును నీరు గార్చే కుట్రకు పాల్పడుతుందని ఆరోపించారు. బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనాలు అమలు చేయడంలేదని ఆయన ద్వజమెత్తారు. బ్రాండిక్స్ కంపెనీలో కార్మిక చట్టాలే కాదు, రాజ్యాంగంలో ఏ చట్టాలు కూడా అమలు కాలేదు. పాలకుల అండతో కార్మిక సంఘాలను దరిచేరనీయ కుండా అరాచకంగా శ్రమ దోపిడీ, లైంగిక దోపిడీకి యాజమాన్యాలు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకుంటూ కార్మికులను తుంగలో తొక్కుతున్నారన్నారు. బ్రాండిక్స్‌తో పాటు సెజ్ పరిధిలో ఉన్న అన్ని కంపెనీలకు కార్మికశాఖ పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేసారు. దళితలకు బ్రాండిక్స్ పరిశ్రమతో పాటు ఏ కంపెనీలో కూడా రక్షణ లేదని, తమకు జరిగిన అన్యాయంపై నిలదీసినందుకు ఉద్యోగం నుండి తొలగించడం దోసులకు కొమ్ముకాయడమే అవుతుందన్నారు. బ్రాండిక్స్ కంపెనీలో మహిళలు లైంగిక వేదింపులు, అత్యాచారానికి గురైనా ఉద్యోగం నుండి తొలగిస్తారన్న భయంతో చెప్పుకోలేని పరిస్థితుల్లో చాలా మంది మహిళా ఉద్యోగినులు ఉన్నారన్నారు. దోషులకు ఎస్‌సి, ఎస్‌టి అట్రాషిటీ కేసుపెట్టి కఠినంగా శిక్షించి బాదితురాలకి ఉద్యోగాన్ని కొనసాగించి నష్ఠపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. కాగా ఈ సందర్భంగా ఎపి మహిళా సమైఖ్య జిల్లా నాయకురాలు బూసి పరమేశ్వరి మాట్లాడుతూ బతుకు తెరువుకోసం వచ్చిన పరాయి దేశస్తుడు సైతం మన దేశ మహిళపై అత్యాచారానికి తెగబడ్డాడు అంటే సమాజంలో మహిళల పట్ల చులకన బావానికి ఇది నిదర్శనమని ద్వజమెత్తారు. బ్రాండిక్స్‌లో మహిళలను వేదించడం, అత్యాచారం గురిచేయడం నిత్యకృత్యమైందని ఆమె ఆరోపించారు. మహిళా ఉద్యోగినులపై కంపెనీల్లో ఏంజరిగినా ఫిర్యాదు చేస్తే ఉద్యోగం నుండి తొలగిస్తామని యాజమాన్యమే బెదిరిస్తున్నందున లైంగిక వేదింపులు, అత్యాచారాలు వెలుగులోకి రాలేదని ద్వజమెత్తారు. ఇదే అదునుగా కంపెనీల్లో యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న నేరస్తులు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. బ్రాండిక్స్‌లో మహిళ ఉద్యోగినుల వేదింపులపై హైకోర్టు మహిళా సిట్టింగ్ న్యాయమూర్తిచే విచారణ జరిపించి శిక్షించాలని ఆమె డిమాండ్ చేసారు.

ఈ ధర్నాలో ఎఐటియుసి జిల్లా నాయకులు కె.సత్యాం జనేయ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్.వి. భద్రం, సత్యనారాయణ, డిహెచ్‌పిఎస్ సత్యనారాయణ, బి.సూర్యారావు, ఈ.సంతోష్‌కుమార్, ఎన్.అనురాదా, బి.విజయలక్ష్మి, కె.లక్ష్మి తదితరులు ఉన్నారు.



దొండపర్తి శ్రీ ఎరుకమాంబ అమ్మవారి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం సుమారు రెండు వేల మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎం. నీలిమ, ధర్మకర్తల మండలి ముక్కి రామకృష్ణ, ఎం.వి.సత్యనారాయణ, జి. గురునాధ రెడ్డి, జి. ఈశ్వరరావు, జననిబోయిన సుజాత. గంగరాజు, వెంకట సత్య గురు గోవింద్, జయరాంబాబు రెడ్డి, 15వ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, కోటేశ్వరరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ దొండపర్తిలో వెలసిన పరదేశి అమ్మవారి ఆలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యాన మంగళవారం జరిగింది. 15వ వార్డు, 31, 44వ వార్డు ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, పి.వి. రామారావు, లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గంట్యాడ శంకర రావు, జన్మభూమి కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరి చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: షష్ఠి రా.1.35; అశ్విని మ.12.22; ఉ.వ.8.25ల 10.00; రా.వ.9.40ల 11.13.

బుధవారం 21-02-2018

**a మేషం:** స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారు లకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**b వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**c మిథునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**d కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**e సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**f కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**g తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**h వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**i ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు.

**j మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**k కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బంది లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**L మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# హనుమంతుని వేదాంత కథ



ఒక రోజు శ్రీ రాముడు హనుమంతుని దగ్గరికి పిలిచి హనుమా !నేను చెప్పిన వేదాంత విషయాలన్నీ విన్నావు కదా. దేహ, జీవ, పరమాత్మలకు సమన్వ యము చేస్తూ చెప్పు అని కోరాడు .అదే శిరోధార్యంగా భావించిన పరమ భక్త శిఖామణి మారుతి శ్రీ రామా ! వేదాంత రహస్యము తెలిసిన తరువాత కూడా ఈ దేహం ఉన్నంత వరకు దేహాన్ని, జీవుణ్ణి , పరమాత్మను వేరు వేరుగానే భావించాలి .దేహ దృష్టితో పరమే శ్వరుని ధ్యానిస్తూ ,సేవించాలి. అన్ని భావాలను త్యజించి, శరణాగతి పొందాలి. ఇతరు లకు ఉపకారం చేస్తూ, వారు కూడా భగవంతుని స్వరూపంగా భావించి, సేవించాలి. ఇలాంటి దానినే భక్తి లక్షణం అంటారు. ఇదే విశిష్టాద్వైత సిద్ధాం తం. జీవుడు వేరు, పరమాత్మ వేరు అని భావిస్తూ, భగవంతుని స్మరిస్తూ ...భగవంతుని పూజలు చేస్తూ ...భగవంతుని మూర్తులను చూసి ఆనందిస్తూ ఉండటాన్నే ద్వైతం అంటారు. జీవుడు, పరమాత్మ ఒక్కరే .ఎందులోను భేదం అనేది లేదు అని భావనలో, ఆచరణలో చూపించటం జ్ఞాన లేక, విజ్ఞాన లక్షణం అంటారు. ఇదే అద్వైత భావన. దేహ బుధ్యాతు దాసోహం, జీవ బుద్ధ్యాతు త్వదంశః ఆత్మా బుధ్యాతు త్వమేవాహం ఇతి మే నిశ్చితా మతిహ్ రామా ! దేహ దృష్టిలో నేను నీకు దాసుడిని .జీవ దృష్టిలో నీవు పరమాత్మవు. నీ అంశ చేత నేను జీవ స్వరూపుడను.పరమాత్మ దృష్టిలో నీవే నేను-నేనే నీవు. ఈ మూడు లక్షణాలు నాలోనూ, నీలోను ఉన్నాయి. ఇంక భేదానికి అవకాశమే లేదు. అని స్పష్ట పరచాడు హనుమంతుడు.. అంజనా నంద నుడి సమాధానం విని పరమానంద భరితు డయ్యాడు దాశరథి. త్వమేవాహం, త్వమేవాహం అని చాలా సార్లు హనుమను అభినందించాడు. యత్రాస్తి భోగో నహి తత్ర మోక్షః యత్రాస్తి మోక్షో నహి తత్ర భోగః శ్రీ మారుతిత్సేవన తత్పరాణాం భోగశ్చ, మోక్షశ్చ, కరస్త యేవ అంటే ఎక్కడ భోగం ఉంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడ మోక్షం ఉంటుం దో అక్కడ భోగానికి అవకాశమే లేదు. కానీ శ్రీ హనుమ సేవా తత్పరులైన వారికి భోగమూ ,మోక్షమూ రెండు తప్పక లభి స్తాయి అని శ్రీ రాముడు వరం అను గ్రహించాడు. దానికి వెంటనే ఆంజ నేయుడు నువ్వు శివుడవు. నేను భద్రుడను.నీకూ నాకు భేదమే లేదు అని చెప్పాడు.

**చిటికెల భాగవతం**

అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత లక్ష్మణుడు, భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు. వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు. రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి,ఒక ప్రణాళిక సిద్ధం చేసు కొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అయిన ఒక పని అప్పగించారు. అదే చిటికెల కార్యక్రమం .ఆ పనినైనా తనకు ఉంచినందుకు పరమానంద పడ్డాడు మారుతి. అందరికి అంగీకారమైన పరి ష్కారం లభించింది. అయోధ్యలో ఉన్నంత కాలం

## సంకీర్తన

శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత, లక్ష్మణుడు,భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు . వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు .రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి, ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అయిన ఒక పని అప్పగించారు. అదే చిటికల కార్యక్రమం. పగలంతా గడిచి పోయింది. సీతాదేవి శ్రీ రాముని గదిలోకి ప్రవేశించింది. హనుమ బయటకు వచ్చేశాడు. తలుపులు మూసేశారు దంపతులు. రాముడు ఎప్పుడు ఆవలిస్తాడో తెలీదు అందుకని హనుమ విడువకుండా చిటికెలు వేస్తూనే ఉన్నాడు. రాముడికి ఆవులింతలు వచ్చి, ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. పధకం బెడిసికొట్టింది. మళ్ళీ అంతా సమావేశమై సేవలన్నీ ఆంజనేయుడే చేయాలి అని నిర్ణయించారు.